

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఉత్తరాంధ్ర
గురువారం
11-4-2024
పేజీలు 5
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం


### జగనన్నను ఎదుర్కోలేకే...
## అధికారం కోసం 'కూటమి' విష ప్రచారం
### అభివృద్ధి సంక్షేమాన్ని సమర్ధవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి
### కార్యకర్తలకు పిలుపునిచ్చిన వైసీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ



**విశాఖపట్నం, ఏప్రిల్ 10, మేజర్‌న్యూస్:**ప్రతీ ఇంటికీ సంక్షేమ ఫలాలు అందించి గర్వంగా ఎన్నికలలో ఓటు అడిగే ధైర్యం ఇచ్చిన ఘనత వై ఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని వైస్సార్సీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మి అన్నారు. బుధవారం విశాఖ లాసన్స్ బే కాలనీ వద్ద వున్న పార్టీ కార్యాలయం లో వివిధ కుల కార్పొరేషన్ల చైర్మన్ లు, డైరెక్టర్ ల సమావేశానికి ఆమె ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూజరుగుతున్న ఎన్నికల కురుక్షేత్రంలో ఏమరుపాటు లేకుండా కార్యకర్తలు పనిచేయాలన్నారు. ఎన్నికలలో సీఎం గా జగనన్న మళ్ళీ ఎన్నికైతే కార్యకర్తల గౌరవం పెరుగుతుందన్నారు. జగనన్నను ఎదుర్కొలేక కూటమి కట్టిన వారు అధికారమే లక్ష్యంగా విష ప్రచారం చేస్తున్నారని దీనిని ఎదుర్కోవడంలో కార్యకర్తలు మరింత క్రియాశీలకం గా వ్యవహారించాలన్నారు. విశాఖ లో వైస్సార్సీపీ కి పటిష్ట నాయకత్వం - మిగతా 2లో

## మే 10న లక్ష్మీనరసింహ స్వామి చందనోత్సవం
### ఏర్పాట్లపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున
### ఎన్నికల ప్రవర్తనా నియమావళి మేరకే దర్శనాలు, ఇతర కార్యకలాపాలు
### 10వ తేదీ ఉదయం 3.30 నుంచి 4.30 గంటల వరకే అంతరాలయ దర్శనాలు
### భక్తులకు ఇబ్బంది లేకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలు



**విశాఖపట్నం, ఏప్రిల్ 10, మేజర్‌న్యూస్:** వచ్చేనెల 10వ తేదీన సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి చందనోత్సవం జరగనుందని.. సంబంధిత ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని వివిధ విభాగాల అధికారులను జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అనుసరించే స్లాట్ల ప్రకారం దర్శనాలకు అనుమతించాలని, ఇతర కార్యకలాపాలు నిర్వహించాలని స్పష్టం చేశారు. 10వ తేదీ ఉదయం 3.30 నుంచి 4.30 గంటల వరకు (గంటపాటు) మాత్రమే అనువంశిక ధర్మకర్త, తితిదే నుంచి పట్టువస్త్రాలు సమర్పించే వారికి, సుప్రీం కోర్టు, హైకోర్టు న్యాయమూర్తులకు, దాతలకు అంతరాలయ దర్శనాలు ఉంటాయని పేర్కొన్నారు. పోలీస్ కమిషనర్ డా. ఎ. రవిశంకర్, దేవాదాయ శాఖ అదనపు కమిషనర్ కె. చంద్రమోహన్, ఈవో శ్రీనివాస మూర్తి, జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, ఏడీసీ కె.ఎస్. విశ్వనాథన్, డీఆర్వో కె. మోహన్ కుమార్ ఇతర అధికారులతో కలిసి స్థానిక కలెక్టరేట్ మీటింగ్ హాలులో బుధవారం సాయంత్రం చందనోత్సవం ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో మిగతా 2లో

## అదరహో.. 'గంటా' ఎన్నికల ప్రచారం
### ఈ జనాన్ని చూస్తుంటే విజయోస్తు సభ లాగా ఉంది
### భీమిలి టీడీపీ అభ్యర్థి గంటా శ్రీనివాసరావు



**భీమునిపట్నం రూరల్, ఏప్రిల్ 10, మేజర్ న్యూస్ :** భీమిలి మండలం, సింగనబంద పంచాయతీలో సభకు విచ్చేసిన జనం ఎంత ఉత్సాహం తో వందలాది మంది టి. డి . పి. లో చేరడం చూస్తుంటే విజయోత్సవ సభలా ఉందని భీమిలి టి. డి. పి. అభ్యర్థి గంటా శ్రీనివాసరావు అన్నారు. తాను పాల్గొనే తొలి బహిరంగ సభకు విశేషంగా జనం మిగతా 2లో

## బోగస్ ఓట్లపై కొణతాల రామకృష్ణ ఫైర్



**అనకాపల్లి, ఏప్రిల్ 10, మేజర్ న్యూస్:** అనకాపల్లిలో బోగస్ ఓట్లపై ఉమ్మడి అభ్యర్థి కొణతాల రామకృష్ణ ఫైర్ అయ్యారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఇంత పెద్ద దేశంలో ఎలక్షన్ ప్రక్రియ సజావుగా జరగాలని, ఎలక్షన్స్ సజావుగా జరగాలంటే ముందుగా ఓటర్ లిస్ట్ సక్రమంగా ఉండవలసిన అవసరం ఉంది అన్నారు. గత 35 సంవత్సరాలగా ఎలక్షన్స్ చూస్తున్నాము కానీ ఎప్పుడూ ఇలాంటి ఓటర్ లిస్ట్ చూడలేదని అన్నారు. ఇప్పుడున్న ఓటర్ లిస్ట్ చూస్తే అయోమయానికి గురికావాల్సి మిగతా 2లో

### సంక్షేమం,అభివృద్ధిని చూసి
## వైసీపీకి ఓటు వెయ్యండి
### భీమిలి నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి అవంతి శ్రీనివాసరావు



**పద్మనాభం, ఏప్రిల్10, మేజర్‌న్యూస్:** గ్రామాలలో చేసిన కోట్లాది రూపాయల అభివృద్ధిని చూసి వైసీపీకి ఓటు వెయ్యాలని భీమిలి నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి అవంతి శ్రీనివాసరావు ప్రజలను కోరారు. బుధవారం రాత్రి ఎంపీపీ కె.రాంబా బు,మండల పార్టీ అధ్యక్షుడు కె.లక్ష్మణరావు ఆధ్వర్యంలో మిగతా 2లో

## అభ్యంతరాలన్నీ పరిశీలిస్తాం
### జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి



**అనకాపల్లి, ఏప్రిల్ 10, మేజర్ న్యూస్:** రాజకీయ పార్టీల నుండి వచ్చిన అభ్యంతరాలన్ని పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి తెలిపారు. బుధవారం కల జెక్టరు కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల తో నిర్వహించిన సమాఎ శంలో ఆయన మాట్లాడుతూ అభ్యంతరాలను ఆధారపూ ర్వకంగా సమర్పించాలన్నారు. మార్చి 16వ తేదీ వరకు వున్న సప్లిమెంటరీ ఓటర్ల జాబితా ఏప్రిల్ 25వ తేదీన అందజేస్తామన్నారు. ఈ నెల 18వ తేదీ నుండి 25వ తేదీ వరకు నామినేషన్ల ప్రక్రియ, 29వతేదీ వరకు ఉప సంహరణ వుంటుందని వివరించారు. అన్ని అసెంబ్లీ నియోజక వర్గాలకు చెందిన ఈవీఎం లపై కమిషనింగ్ వుంటుందన్నారు. తరువాత ఇ వీఎంల రాండమైజేషన్ జరుగుతుందన్నారు. వీటికి అన్ని పార్టీలు వారి ఏజెంట్లను పంపిచాలన్నారు. పార్లమెంట్ ఏఆర్ఓఐన జిల్లా రెవెన్యూ అధికారి ఆధ్వర్యంలో ఎన్నికల సౌకర్యకేంద్రం నిర్వహించబడుతుందన్నారు. వోటర్ గైడ్ అనే కరపత్రాన్ని విడుదల చేయడం జరిగిందని, దానిలో ఆన్ లైన్, ఆఫ్ లైన్ లోఓటరుగా నమోదవడం, దివ్యాంగులకు, 85 సం.లు దాటినవారికి వోటువేసేందుకు కల్పిస్తున్న సౌకర్యాలు, ఎన్నికలు, పార్టీలు, ఓటింగ్ చేయడం పై పూర్తి అవగాహన వుంటుందని వివరించారు. నామినేషన్లకు ముందు ఇంటింటి ప్రచారానికి ఎటువంటి ఆంక్షలు లేవని, శాంతి భద్రతల దృష్ట్యా స్టేషన్ హౌస్ అధికారికి సమాచారం ఇవ్వాలని, ఎన్నికల నిబంధనలకు తప్పక పాటించ వలసి వుంటుందన్నారు . ఈ సమావేశంలో డిఆర్ఓ బి.దయానిధి, మిగతా 2లో

### మీలో ఒకడిగా ఆదరించండి..
## ఓటు వేసి గెలిపించండి
### వైసీపీ ఉత్తర ఎమ్మెల్యే అభ్యర్థి కేకే రాజు అభ్యర్ధన



**విశాఖపట్నం, ఏప్రిల్ 10, మేజర్‌న్యూస్:** విశాఖ ఉత్తర నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు ఎన్నికల ప్రచారం ఉత్సాహంగా సాగుతుంది. స్థానికులను పలకరిస్తూ కె కె రాజు గారు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ మేరకు జీవీఎంసీ 54వ వార్డు పరిధి ఓల్డ్ పోలీస్ స్టేషన్, మరియు 104 ఏరియాలో ప్రాంతాల్లో 54వ వార్డు కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ మెంబెర్ చల్ల రజిని ఈశ్వరరావు తో కలిసి కె కె రాజు బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కొంతసేపు స్థానిక ప్రజలతో ముచ్చటించారు. వ్యాపారాలు సాగిస్తున్న చిరు వ్యాపారులను పలకరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా శ్రీ కె కె రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి మిగతా 2లో

## ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే..
### రాష్టంలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం
### యలమంచిలి మున్సిపల్ చైర్‌పర్సన్ రమా కుమారి



**విశాఖపట్నం, ఏప్రిల్ 10, మేజర్‌న్యూస్:** వైసీపీ అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ ని ఎమ్మెల్యే గా ఒక్క అవకాశం ఇస్తే రాష్ట్రంలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని యలమంచిలి మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమా కుమారి అన్నారు. జీవీఎంసీ పరిధి 58వ వార్డులో ఆమె పర్యటించారు. విశాఖ పశ్చిమ నియోజకవర్గం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ తరపున ఎన్నికల ప్రచారానికి వెళ్లిన మిగతా 2లో

### ఈవీఎంల బాధ్యత రిటర్నింగ్ అధికారులదే
### ఈవీఎంల భద్రతకు గదుల్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలి
### : జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి



**విజయనగరం బ్యూరో, ఏప్రిల్ 10, మేజర్‌న్యూస్ :**ఈ వి ఎం లను రాండమైజేషన్ చేసి అప్పగించిన దగ్గర నుండి పూర్తి బాధ్యత రిటర్నింగ్ అధికారులదేనని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి స్పష్టం చేసారు. అదే విధంగా ఈ వి ఎం లను లను భద్ర పరచిన గదుల్లో 24/7 సి సి కెమెరాలను ఏర్పాటు చేయాలనీ తెలిపారు. కల్లెక్టరేట్ ఆడిటోరియం లో బుధవారం ఆర్.ఓ లు, ఎ ఆర్ ఓ లు, సెక్టార్ అధికారులకు ఈ వి ఎం ల నిర్వహణ పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 12 న ఈ వి ఎం ల మొదటి రాండమైజేషన్ జరుగుతుందని అనంతరం ఈ వి ఎం లను ఆర్.ఓ. లకు అప్పగించడం జరుగుతుందని తెలిపారు. ఈ వి ఎం లు ఉన్న గదులకు డబుల్ లాకింగ్ విధానం ఉండాలని, ఈ వి ఎం లను తెరిచినా ప్రతి సారి వీడియో కవరేజ్ చేయాలనీ అదే విధంగా రాజకీయ ప్రతినిధుల సమక్షం లోనే తెరవాలని అన్నారు. ప్రతి ఈ వీఎం లో మాక్ వోటింగ్ మిగతా 2లో



2 లో

## ధర్మం గెలవాలి... జగన్ రావాలి

## మీ సమస్యలు తీరుస్తా..

2 లో



## అరకు ఎంపీ స్థానం వైసీపీకి కంచుకోట
### రాజన్న రాజ్యం, జగనన్న పాలనకు పెద్దపీట
### ప్రజా సేవకు అంకితం అవ్వాలనే రాజకీయ రంగంలోకి..
### 'మేజర్‌న్యూస్'తో వైసీపీ ఎంపీ అభ్యర్థిని గుమ్మ తనుజారాణి



**పార్వతీపురం, ఏప్రిల్ 10, మేజర్‌న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పేద బడుగు బలహీన వర్గాల ఆకాంక్షల నుండి, దళిత మైనారిటీల, రైతు శ్రామిక వర్గాల సమస్యల పరిష్కారం కోసం ఆవిర్భవించిందని సీఎం జగన్మోహన్ రెడ్డి ఆయా వర్గాల పక్షపాతిగా మొదట్నుండి అడుగులు వేస్తూ సంక్షేమ పథకాల సారథిగా దేశవ్యాప్త గుర్తింపు పొందుతూ పార్టీని ముందుకు తీసుకు వెళ్తున్నారని అరకు వైఎస్ఆర్సిపి ఎంపీ అభ్యర్థిని గుమ్మ తనుజారాణి కితాబ్ ఇచ్చారు. ఆమె రాజకీయ ఆరంగేట్రం కుటుంబ నేపథ్యం ఇంతవరకు వైద్యురాలిగా చేసిన సేవలు పట్ల తృప్తి చెందక మరిన్ని అణగారిన వర్గాల ప్రజల కోసం రాజకీయ రంగం క్రియాశీలక వేదికగా భావించి ఆ దిశగా అడుగులు వేశానని ఆ క్రమంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అరకు ఎంపీగా పోటీకి అవకాశం కల్పించి గుర్తించాలని అన్నారు. బుధవారం సాలూరు నియోజకవర్గం ప్రచార కార్యక్రమానికి వచ్చినాన మేజర్ న్యూస్ తో ప్రత్యేకంగా సంభాషిస్తూ పలు ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు. ఆమె మాటల్లోనే విందాం..

**మొదటిసారి రాజకీయ రంగ ప్రవేశం తోనే అరకు ఎంపీగా పోటీ చేస్తున్నారు మీ ఫీలింగ్..**

**తనుజారాణి..** ముందుగా అందరికీ ధన్యవాదాలు అలాగే నేటి దినపత్రిక సూర్య పాఠకులకు అభినందనలు చెబుతూ మిగతా 2లో

## ప్రచారంలో వైసీపీ జోరు..
### గవరపాలెంలో జోరుగా అనకాపల్లి వైసీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల ప్రచారం



**అనకాపల్లి, ఏప్రిల్ 10, మేజర్‌న్యూస్ :** సీఎం జగన్ మోహన్ రెడ్డి సారథ్యంలో అనకాపల్లి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేస్తున్న తమను గెలిపించమని, గవరపాలెం లో నిర్వహించిన ఎన్నికల ప్రచారం లో పార్లమెంట్ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు, ఎమ్మెల్యే అభ్యర్థి మలసల భరత్ ఓటర్లను కోరారు. అమూల్యమైన రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బలహీన వర్గాల వారి తరపున రైతు కుటుంబానికి చెందిన తనను ప్రజలంతా ఆశీర్వదించాలని అభ్యర్థించారు. ఎంపీగా తనని ఎమ్మెల్యేగా భరత్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఉపముఖ్యమంత్రి పార్లమెంట్ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీ సత్యవతి జిల్లా నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## అడుగడుగునా 'కొత్తపల్లి గీత'కు జన నీరాజనాలు





**పార్వతీపురం, ఏప్రిల్ 10, మేజర్‌న్యూస్:** అరకు పార్లమెంట్ పరిధి రంపచోడవరం నియోజకవర్గం లో ఎన్డిఎ ఎంపీ అభ్యర్థి కొత్తపల్లి గీత బుధవారం ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన అరకు పార్లమెంట్ బీజేపీ ఉమ్మడి అభ్యర్థి కొత్తపల్లి గీత.. సీతపల్లి గ్రామంలో శ్రీ గడి బాఒ నమ్మ అమ్మవారి దర్శనం అనంతరం ప్రచార ర్యాలీలో పాల్గొన్నారు. రంపచోడవరం ఎమ్మెల్యే టీడీపీ ఉమ్మడి అభ్యర్థి మిరియాల శిరీషతో కలిసి కొత్తపల్లి గీత ప్రచార కార్యక్రమంలో పాల్గొని... తమకు ఓటు వేసి గెలిపించాలంటూ ఓటర్లని అభ్యర్థించారు. ప్రచారంలో ఉమ్మడి పార్టీలకు చెందిన పలువురు నాయకులు, ఉమ్మడి పార్టీల కార్యకర్తలు, మహిళామణులు, నియోజకవర్గ ప్రజలు అడుగడుగునా కొత్తపల్లి గీతకు నీరాజనాలు పలికారు.

# మే 10న లక్ష్మీనరసింహ స్వామి చందనోత్సవం

(మొదటి పేజీ తరువాయి)

వ్యవహారించి చందనోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అనుసరించి దర్శనాలు ఉంటాయని, పొలిటికల్ ప్రొటోకాల్ ఉండబోదని స్పష్టం చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని సూచించారు. టిక్కెట్ల విక్రయ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని నగర పరిధిలోని ఏడు నుంచి 10 బ్యాంకుల్లో విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేయాలని, మే నెల 6వ తేదీ లోపు టిక్కెట్ల విక్రయాల ప్రక్రియను పూర్తి చేయాలని దేవాదాయ శాఖ అధికారులను ఆదేశించారు. రూ.1500, రూ.1000, రూ.300 ధరల మేరకు టిక్కెట్ల జారీ ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలన్నారు. టిక్కెట్లపై హెూలో గ్రామ్, వాటర్ మార్కు వచ్చేలా రూపొందించాలని సూచించారు. రూ.1500 టిక్కెట్లు కొనుగోలు చేసిన వారికి మాత్రమే నీలాద్రి గుమ్మం వద్ద నుంచి దర్శనానికి అనుమతిస్తారని స్పష్టం చేశారు. అంతరాలయ దర్శనాలు గంటకే పరిమితం చేశామని, 10వ తేదీ ఉదయం 3.30 నుంచి 4.30 గంటల వరకు మాత్రమే అనుమతిస్తామని చెప్పారు. తర్వాత వచ్చిన వారికి అంతరాలయ దర్శనాలు ఉండబోవని తేల్చిచెప్పారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఈ ఏడాది కొండపైకి వాహనాల రాకపోకలను గణనీయంగా తగ్గించాలని, ఆ మేరకు ప్రణాళికాయుత చర్యలు చేపట్టాలని పోలీసు విభాగ అధికారులకు చెప్పారు. హనుమంతవాక వైపు నుంచి పాత గోశాల వరకు అక్కడ నుంచి అడవివరం వరకు రెండు పార్కింగ్ జోన్లు ఏర్పాటు చేయాలని.. అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని హనుమంతువాక మార్గం వైపు తొమ్మిది, అడవివరం వైపు 12 స్థలాలను గుర్తించాలని సూచించారు. ఈ విషయంపై పోలీసు అధికారులు సంయుక్త పరిశీలన చేసి తుది చర్యలు చేపట్టాల్సి ఉందని పేర్కొన్నారు.భక్తులకు అసౌకర్యం కలగకుండా కొండ దిగువ నుంచి పైకి తరలించేందుకు.. దర్శనం అయిపోయిన తర్వాత కొండ దిగువన దించేందుకు అనువుగా తగినన్ని బస్సులను ఏర్పాటు చేయాలని, ఎక్కడికక్కడ క్యూలైన్లలో విరివిగా తాగునీటి కేంద్రాలను, మజ్జిగ కేంద్రాలను ఏర్పాటు చేయాలని సంబంధిత విభాగాల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గతం కంటే రెట్టింపు సంఖ్యలో వైద్య శిబిరాలను పెట్టాలన్నారు. మరుగుదొడ్లు ఇతర వసతులు సమకూర్చాలని చెప్పారు. విభిన్న ప్రతిభావంతులకు ఆ రోజు సాయంత్రం 4.00 నుంచి 5.00 గంటలకు దర్శనం కోసం స్లాట్ ఇవ్వాలని ఆ మేరకు చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. వాహనాల రద్దీని గణనీయంగా తగ్గించేందుకు పాసులను మంజూరు చేయాలని, ప్రయివేటు వాహనాలను కొండపైకి అనుమతించరాదని స్పష్టం చేశారు. పరిశుభ్రతా చర్యలు పక్కాగా చేపట్టాలన్నారు. ఎక్కడికక్కడ సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని చెప్పారు. కంట్రోల్ రూం ఏర్పాటు చేయాలని అన్ని విభాగాల అధికారులు నిత్యం అందుబాటులో ఉండి సేవలందించాలని పేర్కొన్నారు. పూర్తి పర్యవేక్షణ చేసి ఎప్పటికప్పుడు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. దేవాదాయ శాఖ అధికారులు ఇతర అన్ని విభాగాల అధికారులతో సమన్వయం చేసుకొని పటిష్ట ఏర్పాట్లు చేయాలని, చందనోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున సూచించారు. పోలీస్ కమిషనర్, జీవీఎంసీ కమిషనర్ పలు అంశాలపై అధికారులకు సూచనలు జారీ చేశారు.సమావేశంలో దేవాదాయ, పోలీసు, విద్యుత్, వైద్య, రవాణా, ఆర్టీసీ, రెవెన్యూ తదితర విభాగాల ఉన్నతాధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు

# అధికారం కోసం 'కూటమి' విష ప్రచారం



(మొదటి పేజీ తరువాయి)

ఉందన్నారు. విశాఖ లోనే సీఎం గా ప్రమాణ స్వీకారం చేస్తానన్న జగనన్న విశాఖ నాయకులకు ఊహించని వరం ఇచ్చారన్నారు. దీనిని మరింత సమర్ధ వంతంగా ప్రజల్లోకి తీసుకువెళ్ళాలన్నారు.విశాఖ ను ఉక్కునగరం గా పిలుచుకుంటున్నాం స్టీల్ ప్లాంట్ ను వదులుకునే ప్రసక్తే లేదని అన్నారు.

**విశాఖ యువత ఉపాధి అవకాశాలు**

మెరుగుదలే లక్ష్యంగా ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి పాలన సాగుస్తున్నారని విశాఖ మేయర్ గోలగాని హరి వెంకటకుమారి అన్నారు,వైస్సార్సీపీ పార్టీ జిల్లా అధ్యక్షులు కోలా గురువులు మాట్లాడుతూ విజయనగరం, బొబ్బిలి ఎంపీ గా వున్నపుడే బొత్స ఝాన్సీ లక్ష్మి విశాఖ సమస్యలపై పార్లమెంటు లో గట్టిగా మాట్లాడారన్నారు.వైస్సార్సీపీ పార్లమెంటు ఎన్నికల పరిశీలకులు మళ్ళ విజయ ప్రసాద్,వైస్సార్సీపీ పార్లమెంటు పరిశీలకులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి రెడ్డి,అతిథులుగా రాష్ట్ర , జిల్లా వివిధ కార్పోరేషన్ చైర్మన్లు చొక్కకాల వెంకట్ రావు , సుజాత పిల్లి, బొడ్డ అప్పలకొండవద్దాది మధు సుధన్ రావు , పేర్ల విజయ్ చంద్ర, జాన్ వెస్లీ, శోభా స్వాతి రాణి, అనూష పట్నాయక్, మాధవి వర్మ, మందా రెడ్డి, వంకాయల మారుతి ప్రసాద్, అల్లంపల్లి రాజబాబు, బోని శివరామకృష్ణ, కే రామన్న పాత్రుడు, అడ్డాల కృపా జ్యోతి డైరెక్టర్లు పాల్గొన్నారు.



# అదరహో.. 'గంటా' ఎన్నికల ప్రచారం

(మొదటి పేజీ తరువాయి)

తరలివచ్చారు. భీమిలి మాజీ ఎమ్.పి. పి., జడ్పీటీసీ గాదు వెంకటప్పుడు నాయకత్వంలో 9 పంచాయతీలు నుంచి వందలాది మంది కార్యకర్తలు, సర్పంచ్లు, మాజీ సర్పంచ్ లు, ఎమ్. పి. టి. సి. లు భారీ గా వైస్సార్సీపీ నుండి టి.డి.పి. లో చేరడం కోలాహలంగా జరిగింది. ముందు గంటా శ్రీనివాసరావు గాదు వెంకటప్పుడుని పార్టీలోనికి ఆహ్వానించి కండువాకప్పి ఆహ్వానించగా ఆయన వెంట తాళ్లవలస ఉప సర్పంచ్ సింగపూర్ బుజ్జిరాజు, సింగన బంద సర్పంచ్ గాదు వెంకటనారాయణ, ఎంపీటీసీ తుపాకుల పైడిరాజు, మాజీ సర్పంచ్ మజ్జి వెంకటరావు, కరుభూక్త జోగినాయుడు, గాదు తాతినాయుడు, మొత్తం తొమ్మిది పంచాయతీల నుండి అనేకమంది టి. డి. పి. లో చేరే కార్యక్రమం గంటకు పైగా జరిగింది. జనం గంటను చుట్టుముట్టి అభినందనలతో ముంచెత్తారు. ఈ సందర్భంగా సభ ను ఉద్దేశించి మాట్లాడుతూ భీమిలి నుంచి గెలుస్తానని 9 పంచాయతీలు నుంచి వచ్చిన ప్రజల ఉత్సాహం నిరూపిస్తుందన్నారు. గెలిస్తే మీకు అండగా ఉంటానని అన్నారు. భీమిలి నుండి పోటీ చేసే అవకాశం మీ అందరి పట్టుదల వల్లే వచ్చిందన్నారు. భీమిలి నియోజకవర్గం టి. డి. పి. ఇంచార్జి కోరాడ రాజబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి పాలనలో సామాన్యుడు నలిగిపోతున్నాడు అన్నారు. విద్యుత్, నిత్యవసర వస్తువులు నుంచి అన్ని చార్జీలు తప తల చేసి సామాన్యుడు బతకలేని పరిస్థితి కల్పించారన్నారు. నాసిరకం మద్యం అమ్మి కూలి జనాలను దోచుకుంటున్నారన్నారు. గాదు వెంకటప్పుడు మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు ఆలోచించే టి. డి. పి. లో చేరామని చెప్పారు. వైఎస్ఆర్సిపిలో చేరిన ప్రజలకు ఏమి చేయలేని పరిస్థితి అన్నారు. జనసేన ప్రతినిధి చంద్రరావు మాట్లాడుతూ అవంతి అంటే మోసం అని అన్నారు. బి. జె. పి. నాయకులు కె. రామానాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తద్దిమని, జాతీయస్థాయిలో 400 సీట్లు ఖాయమని అన్నారు. తాతి నాయుడు, మొల్లి లక్ష్మణ రావు, గొల్లంగి ఆనంద బాబు, గాదు చిన్ని కుమారి లక్ష్మి, కురిమిన లీలావతి, బమ్మిడి ఉమ, గుడ్డాల ఎల్లయ్య, జి. వెంకట నారాయణ, పార్టీ మండల అధ్యక్షుడు డి. ఏ. ఎన్. రాజు, కోరాడ రమణ, సింగపూర్ బుజ్జి రాజు, వేణు రాజు, కరుబుక్త ప్రకాష్, పతివాడ రాంబాబు, బి. జె. పి. ప్రసాద్ పట్నాయక్,తదితరులు పాల్గొ న్నారు. ఈ కార్యక్రమంనకు ముందు ఉదయం అన్నవరంలో రామాలయం లో పూజలు చేసి అన్నవరం గ్రామం లోను ,పెద్ద నాగయ్య పాలెం లోను ప్రచారం ప్రారంభించారు.

# బోగస్ ఓట్లపై కొణతాల రామకృష్ణ ఫైర్

(మొదటి పేజీ తరువాయి)

వస్తుందని అన్నారు. గతంలో ఆంధ్ర రాష్ట్రంలో తిరుపతి బై ఎలక్షన్ లో సుమారు 35,000 బోగస్ ఓట్ల కార్డులను డౌన్లోడ్ చేసుకొని ఆ ఎన్నికల్లో అధికార పార్టీ గెలుపొందడం జరిగిందని, అనకాపల్లి నియోజకవర్గంలో ఇప్పుడు వరకు సుమారు 18 వేల బోగస్ ఓట్లు తొలగించడం జరిగిందన్నారు. ఇది పొరపాటున జరిగి ఉంటే తప్పు కాదని కానీ అధికార పార్టీ ఉద్దేశపూర్వకంగానే చేస్తుందన్న అనుమానం మాకు ఉంది అని అన్నారు. ఇంకా అనకాపల్లిలో ఒకే డోర్ నెంబర్ పై 200 నుంచి 300 వరకు బోగస్ ఓట్లు ఉన్నాయని, తక్షణమే ఎలక్షన్ కమిషన్ దృష్టి పెట్టి ఇలాంటి వాటిని తొలగించవలసిన అవసరం ఉందని రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పీలా గోవింద సత్యనారాయణ, తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ ఇంచార్జ్ బుద్ధ నాగ జగదీశ్వరరావు, మల్ల సురేంద్ర, పొన్నగంటి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం,అభివృద్ధిని చూసి వైసీపీకి ఓటు వెయ్యండి

(మొదటి పేజీ తరువాయి)

గ్రామాలలో ఆయన ఎన్నికల ప్రచారంను నిర్వహించారు. ముందుగా గెద్దపేట నుండి కోరాడ వరకు బారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన ప్రచార రదంపై మాట్లాడుతూ కోట్లాది రూపాయలతో గతంలో ఎన్నడూ లేని విదంగా గ్రామాలలో సంక్షేమంను, అభివృద్ధిని చేపట్టారని ఆయన అన్నారు. దీంతో తమకు, ఎంపి అభ్యర్ధిని ఝాన్సీకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు.అయితే వ్యాపార అభివృద్ధికి మాయమాటలు చెప్పి గెలిచిన తరువాత కనిపించని గంటా శ్రీనివాసరావును ఓడించాలని ఆయన అన్నారు.అయతే కోరాడలో వైసీపీలో చేరిన వార్డు సభ్యులు కోరాడ సత్యన్నారాయణకి కండువా వేసారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గిరిబాబు, నాయకులు శ్రీను, సూర్యనారాయణ, సర్పంచ్ చందక శ్రీను ఎంపీటీసీ ,పైడినాయుడు పాల్గొన్నారు.

# ఓటు వేసి గెలిపించండి

(మొదటి పేజీ తరువాయి)

వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు పాలనలో అన్ని వర్గాల వారికి అండగా నిలిచారన్నారు. ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో సంక్షేమాలు కొనసాగాలంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు ఏకపక్షంగా "ఫ్యాన్" గుర్తుపై ఓటు వేసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుపుకుసహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో వీకేపీసీపీఐఆర్ చైర్మన్ ఉత్తర నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు శ్రీ చొక్కాకుల వెంకట్రావు గారు బాకీ శ్యాం కుమార్ రెడ్డి,ఆళ్ళ శివ గణేష్, అమర్ రెడ్డి,అంబటి శైలేష్, దిలీప్, యం.శంకర్, రాంబాబు, రవనమ్మ, అచ్చుతరావు, రమేష్, సోమేశ్, పారన్న, దంతు, హనుమంతురావు, మోహనరావు, ఎల్లాజి,శ్రీను,హరినాధ్ రెడ్డి,ప్రకాష్, దివాకర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, అన్నం నాయుడు, మాస్టర్ మరియు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే..

(మొదటి పేజీ తరువాయి)

రమా కుమారికి స్థానిక ప్రజల నుంచి అఖండ స్వాగతం లభించింది. 58వ వార్డు కార్పొరేటర్ గులిగిందల లావణ్య ,వార్డు అధ్యక్షులు దాట్ల శ్రీనివాస్ రాజు, నాయకత్వంలో బుధవారం జరిగిన ఇంటింట ప్రచార కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు ,యువకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమకుమారి మాట్లాడుతూ విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో 260 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు ప్రభుత్వం చేసిందని ఆమె తెలిపారు. అదేవిధంగా కోరమండల ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ కర్మాగార యాజమాన్యం పారిశ్రామిక ప్రాంత యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని. స్థానిక పరిసర ప్రాంతాలలో సి ఎస్ ఆర్ నిధులతో తాగునీరు, కళ్యాణ మండపాలు నిర్మాణం, ఉచిత వైద్య సేవలు అందజేస్తున్నట్టు వివరించారు. ఆడారి ఆనంద్ కుమార్ ఎమ్మెల్యేగా విజయం సాధించిన తర్వాత మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి కృషి చేస్తారని హామీ ఇచ్చారు. 58 వార్డులో కారాడ వీధి పాత రామాలయం వీధి, దక్షిణ శ్రీహరిపురం ప్రాంతంలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆ ప్రాంత ప్రజలు పెద్ద ఎత్తున పుష్పాలు, . హారతిలతో స్వాగతం పలికారు . రానున్న సార్వత్రిక ఎన్నికలలో విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆడారి ఆనంద్ కుమార్ ను అలాగే విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గం వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బొత్స ఝాన్సీ లక్ష్మీ లను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. జగన్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే విశాఖ పశ్చిమ నియోజకవర్గంను రాష్ట్రంలోని ఒక మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు శ్రీనివాసరాజు ,జె సి ఎస్ కన్వీనర్లు. అంగ రాం ప్రసాద్, పిల్లా.కన్నబాబు ,మండల యూత్ అధ్యక్షులు బర్రి సంతోష్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు ,పాల్గొన్నారు.

# అభ్యంతరాలన్నీ పరిశీలిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

డి.యం.అండ్ హెచ్ వో డాక్టర్ ఏ హేమంత్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు డి.రామ్మూర్తి, డి.టి. రవి కుమార్, వివిధ పార్టీల నాయకులు మాజీ ఎమ్మెల్సీ బి.నాగ జగదీశ్వరరావు (తెలుగుదేశం), ఎంపీపీ గొర్లె సూరిబాబు (వై.సి.పి), డి.పరమేశ్వరరావు (బిజెపి), అల్లు రాజు (సిపియం), డి.సంతోష్ (కాంగ్రెస్), కె.హరనాథబాబు (ఆమ్ఆద్మీ), జి. చిన్నారావు (బిఎస్పీ) తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎంల బాధ్యత రిటర్నింగ్ అధికారులదే

(మొదటి పేజీ తరువాయి)

చేయాలనీ, 5 శాతం ఈ వి ఎం ల పైన వెయ్యి ఓట్లను మాక్ పోలింగ్ నిర్వహించాలని తెలిపారు. ఈ వి ఎం లను భద్ర పరచిన గదుల వద్ద తగు బందో బస్త్ ను ఏర్పాటు చేసుకోవాలని , హాల్ లోపలకు ఎ ఒక్కరు ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలతో వెళ్లకూడదని తెలిపారు. ఎవరెవరు ఎప్పుడెప్పుడు వెళ్తున్నదీ రిజిస్టర్ లో నమోదు చేయాలనీ టీ, స్నాక్స్ బైటే ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్క ఆర్.ఓ. ఎ ఆర్ ఓ ఈ వి ఎం లను ఎలా వినియోగించాలనే విషయాలను క్షున్నంగా తెలుసుకోవలన్నారు. ఈ వి ఎం ల నోడల్ అద్దికారి ఉమా శంకర్ ఈ వి ఎం ల వినియోగం పై పవర్ పాయింట్ ద్వారా వివరించి అనంతరం వీడియో ద్వారా అవగాహన కలిగించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో జాయింట కలెక్టర్ కార్తీక్, డి.ఆర్.ఓ అనిత, ఈ వి ఎం ల నోడల్ అధీకారి డి.ఆర్.డి ఎ పి.డి కల్యాణ చక్రవర్తి ఆర్.ఓ లు, పోస్టల్ బాలెట్ ఇంచార్జ్ డి బి సి కె. సందీప్ , ఎ.ఆర్.ఓ లు, సెక్టార్ అధికారులు పాల్గొన్నారు

# అరకు ఎంపీ స్థానం వైసీపీకి కంచుకోట

(మొదటి పేజీ తరువాయి)

ప్రత్యక్ష రాజకీయాల్లో ఇంతవరకు ప్రవేశం లేదని కాకపోతే పుట్టినిల్లు మెట్టినిల్లు రాజకీయ నేపథ్యంలోనే ఉన్నాయని వారి స్ఫూర్తి, సీఎం జగన్ ప్రోత్సాహంతో ముందడుగు వేసినట్లు తెలిపారు. తండ్రి ప్రభుత్వ ఉద్యోగిగా రిటైర్డ్ తర్వాత స్వగ్రామం హుకుంపేట మండలం అడ్డుమండ పంచాయతీ ప్రెసిడెంట్ గా ఉన్నారని ఇకపోతే మామగారు శెట్టి ఫాల్గుణ ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టారన్నారు.

**వైద్యురాలిగా ఉంటూ రాజకీయంలోకి ఎలా...?**

ఎంబిబిఎస్ తర్వాత వైద్యురాలిగా ప్రజాసేవ చేస్తున్నానని అయితే రాజకీయ రంగంలో ప్రజా సేవ చేసే పరిధిలో మరిన్ని ఉంటూ అవకాశాలు దొరుకుతాయి అన్న ఆలోచనతో పాటు భర్త మామల ప్రోత్సాహంతో రాజకీయ ఆరంగేట్రం చేసినట్లు తెలిపారు. మొదటి ప్రయత్నంలోనే సీఎం జగన్ ఎంపీగా పోటీ చేసే అవకాశం ఇచ్చారని సదా ఆయన పట్ల కృతజ్ఞతతో ఉంటామన్నారు.

**కూటమి పార్టీతో పోటీపట్ల..**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుండి అరకు ఎంపీ స్థానం పార్టీకి కంచుకోటగా నిలుస్తూ ప్రజలు ఆదరిస్తూ వస్తున్నారని గతంలో గొడ్డేటి మాధవి రెండు లక్షల పై చీలుకు మెజార్టీతో గెలుపొందారని గత ఐదేళ్లలో జగన్మోహన్ రెడ్డి అమలులోకి తీసుకువచ్చిన సంస్కరణలు, సంక్షేమ పథకాలతో పాటు రాష్ట్ర అభివృద్ధి రానున్న ఎన్నికల్లో తన విజయానికి మరింత దోహదపడతాయని ముఖ్యంగా పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో తమ పార్టీ అభ్యర్థులు అధికారంలోకి రావడం కాకుండా ఈసారి కూడా హిస్టరీ రిపీట్ చేస్తారన్న నమ్మకం ఉందన్నారు.

**పార్లమెంట్ పరిధిలో సమస్యలపై...** పార్లమెంట్ పరిధిలో అత్యధిక శాతం నిరుపేద గిరిజన కుటుంబాలు ఉన్నాయని మొదట్నుండి వారంతా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సాంప్రదాయ ఓటు బ్యాంకుగా నిలిచారని అదే తనకు మరింత అనుకూలిస్తుందని తెలిపారు. రాజన్న రాజ్యం కావాలంటే జగనన్న పాలన ఉండాలన్న బలమైన నమ్మకంతో పార్లమెంటు పరిధిలోని ఓటర్లు ఉన్నారని వారి నమ్మకమే తన విజయరాస్యమన్నారు.

**పార్లమెంట్ అభివృద్ధిపై...**

అరకు పార్లమెంట్ మూడు జిల్లాల ఏడు నియోజకవర్గాల సమాహారంగా ఉన్న ఏకైక ఎస్టి రిజర్వుడ్ యం.పి నియోజకవర్గం. అత్యధిక గిరిజన కుటుంబాలు కలిగిన నేపథ్యంలో వారి సర్వతామకాభివృద్ధి కోసం సాయి శక్తుల కృషి చేస్తానని సాంప్రదాయ పంటలకు మార్కెటింగ్ గిట్టుబాటు ధర కల్పించాల్సిన అవసరం ఉందని జిసిసి లను బోలోపేతం చేయడం వల్ల సాధ్యమవుతుందన్నారు. ముఖ్యంగా గిరిజనుల ఉత్పత్తి ఆధారిత పరిశ్రమలను నెలకొల్పులం ద్వారా తోడ్పాటు అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యోగ కల్పనతో నిరుద్యోగ సమస్యను తగ్గించేందుకు పారిశ్రామిక రంగం అభివృద్ధి చేయాలని తపన విద్యాధికారాలుగా ఉన్నట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా మారుమూల గిరిజన ప్రాంతాలకు రోడ్డు సౌకర్యం కల్పించడం ద్వారా సాంస్కృతి సాంప్రదాయాలను మైదాన ప్రాంతాలతో పోల్చి అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని విద్యా వైద్య వ్యవసాయ రంగాల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారిస్తానని అలాగే గతం నుండి ఉన్న గిరిజన సమస్యలతో పాటు మైదాన ప్రాంత ప్రజల ఆకాంక్షల నెరవేర్చే విధంగా ముందడుగు వేస్తానని తెలిపారు. ముఖ్యంగా అనునిత్యం ప్రజల్లో ఉంటూ వారి కష్టసుఖాలను పాలుపంచుకుంటానని గెస్ట్ క్యారెక్టర్ గా కాకుండా పూర్తిస్థాయి నాయకురాలుగా గుర్తింపు పొందాలన్నా తపనతో రాజకీయ రంగంలోకి అడుగుపెడుతున్నట్లు తెలిపారు. ముగింపుగా అరకు పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాలలో పోటీ చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థులతో పాటు ఎంపీగా తనకు రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి జగన్మోహన్ రెడ్డి పాలనకు మద్దతు పలికి మరోమారు రాష్ట్ర సీఎం గా ఆయనను గెలిపించాలని పిలుపునిస్తూ ముగించారు.

# భీమిలి,తగరపువలస ప్రెస్ క్లబ్స్ జర్నలిస్టులకు స్వీట్స్ పంపిణీ

(విశాఖపట్నం - ఏప్రిల్10): సమాజానికి నిలువెత్తు అద్దం జర్నలిస్టులేనని స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బంగారు అశోక్ కుమార్ అన్నారు.బుధవారం స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భీమిలి,తగరపువలస ప్రెస్ క్లబ్స్ జర్నలిస్టులకు ఉగాది సంబరాలను నిర్వహించి సభ్యులకు మిఠాయిలు అందజేసారు..ఈ సందర్భంగా బంగారు అశోక్ కుమార్ మాట్లాడుతూఅసోసియేషన్ ఆశయ ఫలాలను అందరికి అందివ్వడమే లక్ష్యంగాకృషి చేస్తున్నామని అన్నారు.. గత ఆరేళ్లుగా జర్నలిస్టుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు.. నిబద్ధత క్రమశిక్షణలతో జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులను ఆదుకోవాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని అన్నారు..తమ ఈ లక్ష్యానికి చేదోడుగా నిలుస్తున్న సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.. భవిష్యత్ లో జర్నలిస్టులకు ఎటువంటి కష్టం వచ్చినా



అసోసియేషన్ పరమైన సహకారాలు ఉంటాయని స్పష్టం చేశారు..ఈ కార్యక్రమంలో తగరపువలస,భీమిలి ప్రెస్ క్లబ్స్ సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

# పశ్చిమాన వైసీపీ దే విజయం

## అభివృద్ధి కే పట్టం కడతారు -ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి ఆడారి మాలతి



విశాఖపట్నం, ఏప్రిల్ 10: పశ్చిమలో వైసీపీదే విజయమని వైసీపీ అభ్యర్థి సతీమణి ఆడారి మాలతి అన్నారు. 57వ వార్డు కార్పొరేటర్ ముర్రు వాణి నానాజీ, వార్డు అధ్యక్షులు పిన్నింటి అప్పలరాజు ఆధ్వర్యంలో ఆశవానిపాలెం ప్రాంతాల్లో వైసీపీ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ తరపున ఆయన సతీమణి ఆడారి మాలతి నియోజకవర్గం కో అబ్జర్వర్ పేడాడ రమణి తో కలిసి ఇంటింటా ప్రచారం చేసారు. ప్రజలు మంగళ హరతులు పలుకుతూ, సానుకూలత వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా కరపత్రాలను ఓటర్లకి పంచుతూ ఆడారికి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. గత రెండున్నారేళ్లగా, నియోజకవర్గం ఇంచార్జ్ గా అనేక అభివృద్ధి, సేవా కార్యక్రమాలు చేసిన విషయాన్ని గుర్తు చేసారు. ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్, ఎంపీఅభ్యర్థి బొత్స ఝాన్సీ కి ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేసారు. ఎమ్మెల్యే గా గెలిస్తే, నియోజకవర్గం అభివృద్ధికి పాటుపడతామని అన్నారు. ఎవరికి ఏ కష్టం వచ్చిన, పిలిస్తే పలికే వ్యక్తి ఆనంద్ అని అన్నారు. ఆడారిని గెలిపించి మరింత అభివృద్ధి కోరుకోవాలని ఆకాంక్షించారు.

# ధర్మం గెలవాలి... జగన్ రావాలి

**ఓటు రూపంలో మీ ఆశీర్వచనాలు అందించండి...**
**- రోడ్ షోలో.. గజమాలలు, హారతులతో జననీరాజనాలు**
**- 33 వ వార్డు ప్రచార యాత్రలో ఎం. పి అభ్యర్థి బొత్స ఝాన్సీ, ఎమ్మెల్యే వాసుపల్లి**



**విశాఖపట్నం, ఏప్రిల్ 10, మేజర్న్యూస్:**ధర్మం గెలవడానికి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని బలపరచాలని ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ, దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్ కుమార్ కోరారు. అల్లిపురం 33వ వార్డులో ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్ కుమార్, ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ, ప్రచార యాత్రలో రాజ్యసభ సభ్యుడు గొల్ల బాబురావు హాజరయ్యారు. వారితో పాటు జిల్లా అధ్యక్షులు కోలా గురువులు, దక్షిణ పరిశీలకులు ద్రోణం రాజు శ్రీవాత్సవ్, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ జాన్ వెస్లీ ప్రచారం చేసారు. ఈ సందర్భంగా బొత్స ఝాన్సీ మాట్లాడుతూ గతంలో ప్రజలకు న్యాయం చేయలేని చంద్రబాబు ప్రభుత్వాన్ని కళ్ళ బొల్లి మాటలు నమ్మొద్దని ప్రజలకు వివరించారు. సంక్షేమం, అబివృద్ధి కావాలంటే ప్రజలందరూ స్థానిక ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్, విశాఖ ఎంపీగా తనకి ఓటు వేసి జగన్ మోహన్ రెడ్డి కి మీ ఆశీర్వచనాలు అందజేయాలన్నారు. ఎమ్మెల్యే వాసుపల్లి మాట్లాడుతూ 33వార్డు ఇక్కడ స్థానిక నాయకులంతా కార్పేటర్ స్థాయి అన్నారు. అందర్నీ ఒక తాటి పైకి తీసుకువచ్చామని, నేడు పెద్ద స్థాయిలో వారు ప్రచార యాత్రకు బ్రహ్మరథం పట్టడం సంతోషం అన్నారు. అలాగే ఇక్కడి అల్లిపురం వెంకటేశ్వరస్వామి ఆలయం, స్థానికులు మధ్య సమస్యను పరిష్కరించామన్నారు. ప్రొసీడింగ్స్ కూడా అయిపోయాయని, రానున్న వైసిపి ప్రభుత్వంలో ఒక నెల లోనే అల్లిపురం దేవస్థానానికి కేటాయించిన 77 కోట్ల 80 లక్షల విలువైన పెదగంట్యాడ లో 4 ఎకరాల స్థలాన్ని అందిస్తామనీ వాసుపల్లీ హామీ ఇచ్చారు. ఈ మేరకు అక్కడి స్థానిక గౌరీ గవర సంఘం నేతలు, స్థానికులు హారతులు ఇచ్చి, శాలువాలు, పూల మాలలు తో ఘనంగా సత్కరించారు. ముందుగా అల్లిపురం వెంకటేశ్వర స్వామి నీ దర్శించుకుని కొబ్బరి కాయలు కొట్టి ప్రచారం ప్రారంభించారు. అల్లిపురం స్థానిక వైసీపీ నేతలు గజమాలతో వాసుపల్లి గణేష్ కుమార్, బొత్స ఝాన్సీలను సత్కరించారు. వెంకటేశ్వర స్వామి మెట్ట లీలామహల్ జంక్షన్ సాయిబాబా వీధి నారాయణ వీధి, విద్యోదయ స్కూల్, సౌత్ జైల్ రోడ్, కల్వరి బాప్టిస్ట్ చర్చ్, కెప్టెన్ రామారావు జంక్షన్, డాల్ఫిన్ హెూటల్, లీలామహల్ పెట్రోల్ బంక్ వరకు రోడ్ షో జరిగింది. ఈ కార్యక్రమంలో వైసిపి వార్డు అధ్యక్షుడు ముత్తా బత్తుల రమేష్, మాజీ కార్పొరేటర్ పచ్చిరపల్లి రాము, వైసీపీ సీనియర్ నాయకులు బొడ్డేటి ప్రసాదరావు, నీలకంఠం, కే శ్రీను, శ్రీహరి రెడ్డి, వై సురేష్, మాజీ కార్పొరేటర్ గరికిన గౌరీ తదితరులు పాల్గొన్నారు.

# మీ సమస్యలు తీరుస్తా....

**ఎన్నికల ప్రచారంలో కుటమి అభ్యర్థి వంశీ కృష్ణ జోరు**

**దక్షిణ నియోజకవర్గం పరిధి 39వ వార్డు చిలకపేట,**



**విశాఖపట్నం, ఏప్రిల్ 10, మేజర్న్యూస్:**లక్ష్మి టాకిస్ ఏరియాలలో బుధవారం తెలుగుదేశం, జనసేన,బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుంది. అడుగడుగునా చిలకపేట వాసులు బ్రహ్మరధం పట్టారు. చాలా సమస్యలతో ఇబ్బందులు పడుతున్నామని వంశీ కృష్ణకు చిలకపేట ప్రజలు తమ గోడు విన్నవించుకున్నారు, ఈ ప్రాంత సమస్యలు మీరే తీర్చాలని వంశీని కోరారు. వారికి వంశీకృష్ణ శ్రీనివాస్ మన ప్రభుత్వం వచ్చిన వెంటనే మీ ప్రాంత సమస్యలు తిరుస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రచారంలో 39వ వార్డు జనసేన వార్డు అధ్యక్షులు మైలపల్లి చిన్న, టీడీపీ వార్డు అధ్యక్షులు వాసుపల్లి దానేష్, %ఎబజూ% వార్డు అధ్యక్షులు సూరడ రాజు మరియు 39 వ వార్డు తెలుగుదేశం, జనసేన , బిజెపి నాయకులు, కార్యకర్తలు, వివిధ వార్డులకు చెందిన వార్డు అధ్యక్షులు, మహిళలు,కార్యకర్తలు పాల్గొన్నారు

## టిడిపి ఆధ్వర్యంలో జయహో బీసీ కార్యక్రమం.



పాయకరావుపేట ఏప్రిల్ 10 మేజర్ న్యూస్.టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు,పాయకరావుపేట కూటమి ఉమ్మడి అభ్యర్థి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు ఆధ్వర్యంలో జయహో బీసీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు,చింతకాయల రాంబాబు,జూరెడ్డి ప్రసాద్,బొంది కాశీ విశ్వనాథ్, మలిపెద్ది రమణ,బత్తిన అచ్చిరాజు,లెక్కల గోవింద్,వేములపూడి అప్పారావు,పిన్నింటి సూరిబాబు,దువ్వ శ్రీనివాస్,యల్లపు సతీష్,దొంగల శ్రీను,భీమిరెడ్డి బాబ్జి,పల్లా శ్రీను,ఉలబలా సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## గజపతినగరంలో ఘనంగా ముత్యమాంబ తల్లి తీర్థ మహోత్సవం



చోడవరం ,ఏప్రిల్ 10 ,మేజర్ న్యూస్ – మండలంలోని గజపతినగరం గ్రామ ప్రజల అరాధ్యదైవం ముత్యమాంబ అమ్మవారి తీర్థ మహోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. ఉత్సవం సందర్భంగా భక్తులంతా భారీ ఊరేగింపు తో ఆలయం వద్దకు చేరుకున్నారు. అగ్నిగుండాలు తొక్కి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అమ్మవారికి పసుపు, కుంకుమ, చీర , సారే సమర్పించి ధూప, దీప నైవేద్యాలతో పూజలు నిర్వహించారు. తీర్థ మహోత్సవం సందర్భంగా సాయంత్రం జిల్లాస్థాయి ఎడ్ల బండి పరుగు పందాలు నిర్వహించి , ఆలయ కమిటీ, గ్రామ పెద్దలు. నిర్వాహకులు చేతుల మీదుగా విజేతలకు నగదు బహుమతులను అందజేశారు. సాయంత్రం తీర్థ మహోత్సవంలో మహిళల కోలాటాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. స్థానికులతో పాటు పరిసర గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

### ఎస్. ఎం. ఎం. యూత్ లీడర్ నాగరాజు ఆధ్వర్యంలో ప్రసాద వితరణ



చోడవరం ఏప్రిల్ 10, మేజర్ న్యూస్ – మండలంలోని గజపతినగరం గ్రామంలో బుధవారం జరిగిన ముత్య మాంబ అమ్మవారి ఉత్సవంలో స్థానిక ఎస్ ఎం ఎం యూత్ లీడర్ కనిశెట్టి నాగరాజు ఆధ్వర్యంలో పులిహోర ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల సంఘం అధ్యక్షులు పెంటకోట సూరిబాబు, కనిశెట్టి ఆది, రాము,, మాడిశెట్టి వేణు, ఎస్ ఎం ఎం యూత్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

### శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్.



పాయకరావుపేట ఏప్రిల్ 10 మేజర్ న్యూస్.పట్టణంలోని రాజుగారు బీడు ప్రాంతంలో వ్యవసాయ భూముల బోర్లకు విద్యుత్ సరఫరా కొరకు ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫార్మర్ బీటలు వారి పూర్తిగా శిధిలావస్థకు చేరుకుంది.ఇప్పటికే పూర్తిగా ఒక పక్కకు ఒరిగి పోయిన ట్రాన్స్ఫార్మర్ ఏ క్షణమైనా కూలిపోయే ప్రమాదం ఉంది.ప్రమాదకరంగా మారిన ట్రాన్స్ఫార్మర్ ని ఆనుకొని ఉన్న లేఔట్ లో నివాస గృహాలు ఉండటం,ఆ లేఔట్ లోకి వెళ్లే ప్రధాన మార్గం ట్రాన్స్ఫార్మర్ పక్కనుంచే కావడంతో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని ఆ ప్రాంతవాసులు బిక్కుబిక్కుమంటూ జీవనం కొనసాగిస్తున్నారు. అప్పుడప్పుడు శిధిలావస్థకు చేరిన ట్రాన్స్ఫార్మర్ నుంచి మెరుపులు,మంటలు రావడంతో మనుషులకు, పశువులకు సైతం ప్రాణ అపాయం పొంచి ఉంది.ప్రమాదం జరిగాక దిద్దుబాటు చర్యలు చేపట్టే కంటే ముందుగానే విద్యుత్ అధికారులు స్పందించి శిధిలావస్థకు చేరుకున్న ట్రాన్స్ఫార్మర్ను పూర్తిగా తొలగించి జనావాసాలకు దూరంగా ఏర్పాటు చేయాలని ఆ ప్రాంతవాసులు కోరుకుంటున్నారు.

## జనసేనాకు రాజన్ రాజీనామా

జి.మాడుగుల, మేజర్ న్యూస్.ఏప్రిల్ 10.జనసేనా పార్టీ అల్లూరి జిల్లా సహాయ కార్యదర్శి, న్యాయ సలహాదారుడు కీల్లో రాజన్ తన పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసినట్టు బుధవారం స్థానిక విలేకరులకు తెలిపారు. అల్లూరి జిల్లా లో జనసేన కు ఒక్క టికెట్ కూడా కేటాయించక పోవడంతో మనస్తాపం చెంది తన పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసినట్టు ఆయన తెలిపారు.

### కలిగొట్ల స్నిగ్ధ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా కానుక



భీమునిపట్నం, ఏప్రిల్ 10, మేజర్ న్యూస్ : కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో, రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని భీమిలి జామియా మసీద్ లో బుధవారం ఉదయం 10 గంటల కు మసీదు ఆవరణలోఆర్థికంగా వెనుకబడిన 20 మంది పేదముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫాకానుక గా నెలకి సరిపడా కిరాణా సామాన్లు ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భముగా ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ్ ముస్లిం సోదర, సోదరీమణులకు పవిత్ర రంజాన్ శు భాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు కలిగొట్ల భానోజీరావు ,ఫౌండేషన్ సభ్యులు మరియు జామియా మసీద్ ముస్లిం మత పెద్దలు, షేక్ అన్వర్, షేక్ సుభాని,తాజుద్దీన్, అబ్దుల్ వారిష్, భాషా, పాల్గొన్నారు.

# పండుగ నాడే అన్న అయ్యన్న నాపై బురదజల్లే కార్యక్రమం

### వైసీపీ సీనియర్ నాయకుడు చింతకాయల సన్యాసి పాత్రుడు

నర్సీపట్నం, ఏప్రిల్ 10, మేజర్ న్యూస్ : ఉగాది పండుగ నాడే మాజీ మంత్రి అన్న అయ్యన్న మరిడమ్మ పండుగ నగల విషయంలో నాపై బురదజల్లే కార్యక్రమం చేపట్టాడన్నారు. బుధవారం ఆయన నర్సీపట్నంలో విలేకరులతో మాట్లాడుతూ, మరిడిమాంబ మ్మవారి వస్తువులు అప్పగించకపోతే నాపై అయ్యన్నపాత్రుడు పోలీసు కంప్లైంట్ ఇస్తానన్నాడని, ఇందులో భయపడాల్సింది లేదని నేను కూడా ఫిర్యాదు చేస్తానన్నారు. అమ్మవారి పండుగ చేసేది మా కుటుంబమేనని, నా దగ్గరే బంగారు, వెండి ఆభరణాలు ఉండడం యదార్ధమన్నారు. పండగలో అంతా నేనే బాధ్యతగా చూసుకోవడం జరుగుతుందన్నారు. గతంలో 2018లో పండుగ జరిగిందని, కరోనా వల్ల 2020, 2022లో పండుగ జరపలేదన్నారు. మరిడమ్మ దేవాలయాన్ని దేవాదాయ ధర్మాదాయ శాఖకు అప్పగించారని, త్వరలో జరిగే పండుగలో నా దగ్గర ఉన్న అమ్మవారి అభరణాలు అధికారులు, ఎమ్మెల్యే, పెద్దల సమక్షంలో అప్పగిస్తానన్నారు. అయ్యన్నపాత్రుడుకు ఆభరణాలను అప్పగించాల్సిన అవసరం లేదని , అది ప్రజల సొమ్మని ప్రభుత్వానికి స్వాధీనం చేస్తానన్నారు. ఆరోజు అయ్యన్నపాత్రుడు కూడా గతంలో వాడుకున్న ఆరు లక్షల రూపాయలతో పాటు ఏమైనా అమ్మవారి వస్తువులు ఉంటే అవి కూడా పెద్దల సమక్షంలో అప్పగించాలన్నారు. పండుగనాడు నాపై చేసిన విమర్శలకు ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని పత్రికా సమావేశం ఏర్పాటు చేశానన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాలన , సంక్షేమ పథకాలు అభివృద్ధిని ప్రజలు స్వాగతిస్తున్నారని, వైసీపీ నాయకులు కార్యకర్తలు కంటే



ప్రజలే జగన్మోహన్ రెడ్డి పరిపాలనపై మంచి అవగాహన కలిగి ఉన్నారన్నారు. నర్సీపట్నంలో 40 ఏళ్లలో అనేకసార్లు మంత్రిగా ఎంపీగా ఎమ్మెల్యేగా తెలుగుదేశం నాయకుడు చేసిన అభివృద్ధికి, ఐదు సంవత్సరాలలో ఎమ్మెల్యేగా గణేష్ చేసిన అభివృద్ధికి పోలిక చూసుకొని మాట్లాడాలన్నారు.ఎమ్మెల్యే గణేష్ అంటే మంచితనమని, అందరినీ ఆప్యాయంగా పలకరించే గుణం ఉందని, అటువంటి శాంతియుత పరిపాలన కావాలా? అయ్యన్నపాత్రుడు అంటే అరాచకం, దౌర్జన్యమని అటువంటి పరిపాలన కావాలో ఆలోచించుకొని విజ్ఞతతో ప్రజలు ఓటు వేయాలన్నారు. ఎమ్మెల్యేగా ఉమాశంకర్ గణేష్ ను, ఎంపీగా బూడి ముత్యాల నాయుడును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు

# భక్తులకు అసౌకర్యం కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు

### జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత

పాడేరు,ఏప్రిల్ 10,మేజర్ న్యూస్ :గిరిజన ఆరాధ్య దైవం మోదకొండమ్మ జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగ కుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత ఆదేశించారు. మే 19, 20, 21 తేదీలలో మోద కొండమ్మ జాతరను ఘనంగా నిర్వహించాలని స్పష్టం చేసారు. ఐటిడి ఏ సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు సమన్వయంతో పని చేసి జాతరను విజయవంతం చేయాలని పేర్కొన్నారు. పారిశుద్ధ్యం, తాగునీటి సదుపాయాలు, రవాణా సౌకర్యాలు, విద్యుతు సదుపాయాలు, భోజన వసతి సౌకర్యాలు, వైద్య సేవలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. తాగునీటి సమస్య లేకుండా మంచి నీటి ట్యాంకర్లను ఏర్పాటు చేసి తాగునీటిని సరఫరా చేయాలని గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులకు సూచించారు. జాతర సంద్భంగా అదనపు సిబ్బందిని నియమించి మెరుగైన పారిశుద్ధ్యపు పనులు



నిర్వహించాలని జిల్లా పంచాయతీ అధికారులను ఆదేశించారు. తగినన్ని బస్సులను నడపాలని ఆర్టీసి అధికారులకు చెప్పారు.జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎనిమిది నుండి తొమ్మిది వందల మంది పోలీసులతో పోలీసు బంధోబస్తు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ట్రాఫిక్

కు అంతరాయం లేకుండా ముందుగా పార్కింగ్ ప్రదేశం నిర్దేశించుకుని భూమి చదును, విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేయాలని సూచించారు.

# ఓటమి భయంతోనే వైసీపీ తప్పుడు ప్రచారం

### తీవ్రంగా ఖండించిన బీజేపీ, టిడిపి, జనసేన కూటమి నేతలు-జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు

అనకాపల్లి, ఏప్రిల్ 10, మేజర్ న్యూస్: అనకాపల్లి ఎంపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న సిఎం రమేష్ సోదరుడు సీఎం రాజేష్ పై మంగళవారం అనకాపల్లి లో కొన్ని వాట్సప్ గ్రూపులు, సామాజిక మాధ్యమాలలో ఫేక్ న్యూస్ వైరల్ కావడం పట్ల టిడిపి నాయకులు, మాజీ ఎమ్ ఎల్ ఏ పీలా గోవింద సత్యనారాయణ, జిల్లా బిజెపి అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, ఎం పి అభ్యర్థి సి ఎమ్ రమేష్ కుమారుడు రిత్విక్ లు తీవ్రంగా ఖండించారు. బుధవారం అనకాపల్లిలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ స్థానిక వైసిపి నాయకుల ప్రోద్బలంతోనే ఇటువంటి అసత్య కథనాలు వ్యాప్తి అవుతున్నాయని అన్నారు. అసత్య ప్రచారం ద్వారా బురదజల్లి లబ్ధి పొందాలని చూస్తున్న వైసీపీ పార్టీ నేతలపై అనకాపల్లి ఎస్పీకి ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు. ఓటమి భయంతో వైసీపీ చేస్తున్న కుట్రలో భాగం కావొద్దని పత్రికా ముఖంగా ప్రజలను కోరారు. ఇలాంటి అసత్య ప్రచారాలు నమ్మవద్దని, ఇటువంటి కుట్రలను తిప్పి కొట్టాలని ప్రతి ఒక్కరినీ కోరుతున్నామని పేర్కొన్నారు. ఇటువంటి తప్పుడు రాతలు వ్రాసిన



వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇటువంటి అసత్య ప్రచారాల పట్ల బీజేపీ, టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వీటిపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేసామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

# అత్యవసర సర్వీసు ఓటర్లు పోస్టల్ బ్యాలేట్లను సక్రమంగా వినియోగించాలి

### జిల్లా కలెక్టర్ విజయ సునీత



పాడేరు : ఏప్రిల్ 10:మేజర్ న్యూస్ :అత్యవసర సర్వీసు ఓటర్లు పోస్టల్ బ్యాలట్లను సక్రమంగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత సూచించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశమందిరంలో అత్యవసర సర్వీసులకు చెందిన శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, పోస్టల్ బ్యాలట్ కు అర్హతగల సిబ్బంది వారి వారి శాఖాధిపతుల ద్వారా ఫారం 12డి లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. అందులో గల ఓటరు క్రమ సంఖ్య ఓటరు వివరాలతో నమోదు చేసి సంబంధిత ఆర్ ఓ కు దరఖాస్తు చేసుకుంటే బ్యాలట్ పేపర్ తో పాటు 13 ఎ, బి,సి,డి లను పంపించడం జరుగుతుందన్నారు. ఓటరు ఓటు వేసి 13బి అనే చిన్న కవర్ లో పెట్టి అతికించాలని, 13ఎ లో డిక్లరేషన్ పూర్తి చేసి గజిటెడ్ అధికారి సంతకం చేయించి దానిని మరియు అతికించిన చిన్న కవర్ కలిపి 13సి అనే పెద్ద కవర్ లో పెట్టి సంబంధిత ఆర్ ఓ కు పంపించాలని సూచించారు. ఐతే ముందుగా డిక్లరేషన్ పరిశీలించి తప్పులు లేకుండా ఆమోదించబడినప్పుడు మాత్రమే పోస్టల్ బ్యాలట్ ఓపెన్ చేయడం జరుగుతుందని వివరించారు. ఓటర్లు 13డి లో ఇచ్చిన సూచనల ప్రకారం డిక్లరేషన్, బ్యాలట్ నింపాలని కలెక్టర్ విశిదీకరించారు. డిక్లరేషన్ లో సంతకం లేకపోయినా, గజిటెడ్ అధికారి సంతక0 లేకపోయినా దానిని పరిగణనలోకి తీసుకోబడదని తెలిపారు. అదేవిధంగా 40 శాతం పై బడిన విభిన్న ప్రతిభావంతులు, అనారోగ్యంతో భాద పడుతూ మంచానికే పరిమితమైన వారు కూడా ఈ ఫారం 12డి సదుపాయాన్ని వినియోగించుకోవచ్చని తెలిపారు. ఇప్పటికే ఎన్నికల విధులలో వున్న పిఒలు, ఎపిఒలు, తదితర ఎన్నికల సిబ్బంది ఫారం 12 ద్వారా దరఖాస్తు చేసుకొని పోస్టల్ బ్యాలట్' వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.ఈ సమావేశంలో డిఆర్ఓ బి. పద్మావతి, పోస్టల్ బ్యాలట్ నోడల్ అధికారి ఎస్.బి.ఎస్ నంద్, వివిధ అత్యవసర సర్వీసుల విభాగాధిపతులు తదితరులు పాల్గొన్నా

# దక్షిణ వైసీపీలోకి టిడిపి జనసేన శ్రేణులు

**విశాఖపట్నం, ఏప్రిల్ 10, మేజర్న్యూస్:**జీవీఎంసీ 35 వ వార్డు నుండి ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ సమక్షంలో టిడిపి జనసేన పార్టీ శ్రేణులు వైసీపీలో చేరారు. ఆ వార్డు వైసిపి అధ్యక్షుడు %డ% వార్డు ఇంచార్జ్ అలుపనకనకారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఉదయం నూనె మిల్లు ఆటో స్టాండ్ సంఘం, టిడిపి, జన సేన సభ్యులకు కండువా కప్పి వాసుపల్లి పార్టీలోకి ఆహ్వానించారు. ఏ కష్టం వచ్చినా ఫోన్ చేస్తే మీకు అండగా ఉంటానని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ వారికి భరోసా ఇచ్చారు. దక్షిణంలో ప్రతిపక్షాలు ఫ్యాన్స్ స్పీడుకు చెదిరిపోయేలా అమూల్యమైన ఓటు వేసి ఫ్యాన్ కి వేసి తనతో పాటు ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ గెలిపించుకోవాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో అలుపన బుజ్జి, చిల్లా సీతారెడ్డి, లాలం రాము, బాడిత సురేష్, అలుపన సూర్యనారాయణ, నెల్లి రమణ, అలుపన దసరా, దుంప రమణ, నాయన రాము,



అలుపన జగన్నాథం, నెల్లి కన్నబాబు, రాజన అప్పారావు, నిద్ర బింగ రాము, రాజన నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

# తాడ్డి కుంటుంబానికి కౌంట్ డౌన్ ప్రారంభం..!

### కోట్ల దశ తిరిగింది.. తాడ్డి దిశ మారింది...! ఇది కలయిక సభ కాదు బలప్రదర్శన సభ

మెరకముడిదాం మేజర్ న్యూస్ 10. మెరకముడిదాం మండలం చినబంటు పల్లిలో నిన్న జరిపిన పార్టీలో కలయిక సభ శృతి మించి బలప్రదర్శన సభ గా మార్చారని గుస గుసలు వినిపిస్తున్నాయి. ఓడలు బళ్లు,బళ్లు ఓడలు అవుతాయని , పురాణాల్లో చెప్పడం విన్నాం కానీ నిజరూపంలో ఇప్పుడే చూస్తున్నాం. బుధవారం మెరకముడిదాం మండలం చినబంటుపల్లిలో నిర్వహించిన తెలుగుదేశం లో కోట్ల కుటుంభం కలయకతో మెరకముడిదాం తెలుగుదేశం పార్టీలో చిచ్చు మొదలయింది. మండలం లో ఉన్న 95 శాతం టిడిపి కేడర్ తో సభను నిర్వహించి తమ బలంగా తాడ్డి కుటుంబానికి కోట్ల కుటుంభం సవాలు విసిరింది.దీంతో నిన్న మొన్నటి వరకూ, మకుటం లేని మహారాజు లా,15 ఏళ్ళ నుండి తెలుగుదేశం పార్టీ నీ ఒంటి చేత్తో, ఏక చత్రాధిపత్యం గా ఏలిన తాడ్డి



కుటుంబం ఇక రాజకీయాల్లో కనుమరుగు అయ్యే పరిస్థితులు దగ్గరలోనే

ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. చినబంటుపల్లిలో నిన్నటి రాజకీయ సభలో జరిగిన పరిణామాలు బేరీజు వేసుకున్న, ఒక యువతరం నాయుకుడు పునరాలోచనలో పడేవకాశం ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం.మొదటి స్థానం కొరకు కొత్తగా మండల పదవులు ఆశించి చేర బోయేవారికి ఇదొక హెచ్చరికలా మారింది.

### వెంపాడ శ్రీనివాస్ రెడ్డికి 2024 బెస్ట్ సోషల్ వర్కర్ అవార్డు



భీమునిపట్నం, ఏప్రిల్ 10, మేజర్ న్యూస్ : ఉగాది పండగ సందర్భంగా విశాఖపట్టణం రామ్ నగర్ హోటల్ ఎలిగాంట్ లో విశాఖపట్టణం ఆక్టివ్ 24ఐ7ఛారిటబుల్ ట్రస్ట్ వారు ఉగాది పురస్కార్ 2024 అవార్డుల పంక్షన్ లో భాగంగ తగరపువలస నిత్య సేవకులు డా.వెంపాడ శ్రీనివాసరెడ్డి ( వెంపాడ వెల్ఫేర్ సొసైటి అధ్యక్షులు ) కి ముఖ్య అతిధులు రాజ శిఖామణి ( మాజీ సూపరండేంట్ ఆఫ్ పోలీస్ ) మరియు కుమార స్వామీజి ( పరమ పూజ ఆచార్య గురువర్య) చేతులు మీదుగా 2024 బెస్ట్ సోషల్ వర్కర్ అవార్డు అందజేశారు. తరువాత వెంపాడ మాట్లాడుతు తల్లి గర్భం నుంచి ఎలా వస్తామో చివరికి మనం మట్టిలో కలిసిపోతాము ఈ మధ్య కాలంలో మనం చేసే మంచి కార్యాలు పది మందికి సహాయం చేసేవి గుర్తుగా మిగులుతాయాని మరియు ఆయన చేసే సేవలు వివరించారు. ఈ కార్యక్రమంలో చైతన్య,అత్తాడ అవినాష్, ప్రశాంతి పాల్గన్నారు.

## కొండ కొడాబులో విస్తారంగా పుచ్చకాయల సాగు



దేవరాపల్లి, ఏప్రిల్ 10 మేజర్ న్యూస్ : మండలంలోని తామరబ్బ పంచాయతీ శివారు కొండ కోడాబులో పుచ్చకాయల సాగు విస్తారంగా సాగు చేస్తున్నారు. దేవరాపల్లికి సమీపంలో ఉన్న ఈ గ్రామంలో తాడేపల్లిగూడెం కు చెందిన ఏవి కృష్ణారావు సుమారు పదేళ్లుగా పుచ్చకాయల సాగు సాగిస్తున్నారు. ఏడాది 8 ఎకరాల్లో పంట పండించారు. పచ్చిరొట్ట ఎరువు వేసి వాటిని కలియదున్ని తర్వాత పంట సాగిస్తున్నారు. ఏడాది ఒక్కో కాయ 8 నుంచి 12 కిలోల వరకు పెరిగింది. విశాఖపట్నం కి చెందిన వ్యాపారులు పొలం వద్దకు వచ్చి కొనుగోలు చేస్తున్నారు. 8 ఎకరాల్లో 140 టన్నులు పంట దిగుబడి రాగా మరో 20 టన్నుల మేర కోయడానికి సిద్ధంగా ఉందని కృష్ణారావు తెలిపారు. టన్ను సైజు (10 నుంచి 12 కిలోలు) బట్టి రూ.12 వేలు పలకగా, చిన్నవి 5 నుంచి 8 కిలోల వరకు రూ.11 వేలు చొప్పున విక్రయించినట్లు చెప్పారు. కరోనా కాలంలో తప్పా మిగిలిన రోజుల్లో నష్టం లేకుండా పంట పండుతుందని కృష్ణారావు తెలిపారు.

## దివ్యాంగులు సులభంగా ఓటు వేయడానికి తగిన ఏర్పాట్లు

### జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత



పాడేరు,ఏప్రిల్ 10,మేజర్ న్యూస్ సార్వత్రిక ఎన్నికలలో దివ్యాంగులు సుభంగా ఓటు వేయడానికి తగిన ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత స్పష్టం చేసారు. దివ్యాంగులు ఓటువేయడాని ఏర్పాటు చేసిన సులభతర జిల్లా పర్యవేక్షణ కమిటీ సమావేశం ఐటిడిఏ సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ దివ్యాంగులు ఓటు వేయడానికి వీలుగా ఉండే విధంగా పోలింగ్ కేంద్రాలకు ర్యాంపులు నిర్మాణం చేయడం జరిగిందన్నారు. ఓటు హక్కు కలిగిన దివ్యాంగులను ముందుగా గుర్తించి నివేదిస్తే సంబంధిత పోలింగ్ కేంద్రాలకు వీల్ చైర్లను సమకూరుస్తామని పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు దివ్యాంగులకు, అంధులకు ఓటు వేయడానికి సహాయకులను అనుమతిస్తామని చెప్పారు. ఓటు హక్కు వినియోగంపై దివ్యాంగులకు అవగాహన సదస్సులు నిర్వహంచడం జరిగిందని వికలాంగ సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు జె. మాధవి జిల్లా కలెక్టర్ కు వివరించారు.ఈ సమావేశంలో అరకు అసెంబ్లీ నియోజక వర్గం రిటర్నింగ్ ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్, సబ్ కలెక్టర్ ధాత్రి రెడ్డి, డి. ఆర్. ఓ పద్మావతి, రహదారులు భ వనాల శాఖ ఇ ఇ బాల సుందర బాబు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

### ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా

#### తూర్పు నియోజకవర్గ వైసిపి సీనియర్ నేత ,ప్రముఖ సంఘ సేవకులు

**విశాఖపట్నం, ఏప్రిల్ 10, మేజర్న్యూస్:**ఉపకార్ చారిటబుల్ అధ్యక్షుడు కంచర్ల అచ్యుతారావు నియోజకవర్గ పరిధిలోని.సుమారు 300మంది ముస్లిం కుటుంబాలకు ఆయన కార్యక్రమంలో రంజాన్ తోఫా అందించారు..ఈ సందర్భంగా కంచర్ల అచ్యుతారావు మాట్లాడుతూ..ముస్లిం సోదరులందరూ పవిత్ర రంజాన్ మాసంలో చిన్న పెద్ద తేడా లేకుండా మహిళలతో పాటు అందరూ కూడా 30 రోజులు కఠిన ఉపవాసాలు ఉంటారని అలాగే ప్రతిరోజు మసీదులో నమాజ్ చదువుతారని ఈ రంజాన్ మాసంలో పేదలకు తనకొచ్చిన 100 రూపాయల ఆదాయంలో రెండున్నర రూపాయలు పేదలకు పంచుతారని నిరుపేదలందరికీ వస్త్రా రూపేనా ఆర్థికంగా దానధర్మాలు ముస్లింలు చేస్తారని చెప్పారు ముస్లింలకు చేయూతనిచ్చిన పార్టీ వైసీపీ పార్టీ మాత్రమే అని ముస్లింల సంక్షేమానికి అనేక కార్యక్రమాలను పెట్టి సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా ఎదుగుదలకు వైసీపీ ముస్లింల పక్షాన ఎప్పుడు ఉంటుందని తెలిపారు ముస్లింల గురించి ఆలోచించి వారికి అన్ని విధాలా ఆదుకునేందుకు సీఎం జగన్ అనేక పథకాలు అమలు చేయడం గొప్ప విషయం అని తెలిపారు.కార్యక్రమంలో రెహమాన్, పర్వీన్, రామారావు, వాసు, చిన్న, ట్రస్ట్ ఇంచార్జి సుదీర్ పాల్గొన్నారు

## హెక్టర్ బ్లాక్ స్టోమ్ను ప్రవేశపెట్టిన ఎంజి

విశాఖపట్నం, ఏప్రిల్ 10,: ఎంజి (మోరిస్ గ్యారేజెస్), ఎంజిహెక్టర్ యొక్క బ్లాకార్క్ ఎడిషన్ను ప్రారంభించిందని మీడియా ప్రతినిధి తెలిపారు ఎంజి హెక్టర్ బ్లాక్ స్టోమ్ స్టార్రి బ్లాక్ బాహ్య రంగు బ్లాక్ థీమ్ ఇంటీరియర్లను కలిగి ఉందని ఇది భారతదేశ ప్రారంభ ఇంటర్నెట్ ఎస్యూవి యొక్క కమాండింగ్ లక్షణాలను ప్రతిబింబిస్తుందని టెక్ కనెక్ట్ చేయబడిన ఫీచర్ల శ్రేణితో ప్యాక్ చేయబడీ, హెక్టర్ బ్లాక్ర్క్ దాని విలక్షణమైన సౌందర్యంతో, ఎస్యూవి ఔత్సాహికులకు అసమానమైన శక్తి, లగ్జరీని అందిస్తుందన్నారు . దాని విభాగం విలక్షణమైన డిజైన్ అంశాలలో ప్రముఖ ఆఫర్లతో, హెక్టర్ బ్లాక్స్ ఎడిషన్ 5, 6, 7–సీటర్ కాన్ఫిగరేషన్లలో అందించబడుతుందని .దాని ఆకర్షణీయమైన బాహ్యభాగంతో పాటు,ఎంజి హెక్టర్ బ్లాక్ స్టోమ్ ఆధునికత లగ్జరీని ప్రతిబింబించే గన్ మెటల్ స్వరాలుతో సంపూర్ణమైన బ్లాక్ థీమ్ ఇంటీరియర్ను కలిగి ఉందని హెక్టర్ బ్లాక్ స్టోమ్ శక్తి, లగ్జరీ అధునాతన సాంకేతికతను సజావుగా కలపడం ద్వారా విలక్షణమైన ఆకర్షణీయమైన లుక్స్ పార్టీ బ్లాక్ థీమ్ ఎక్స్టీరియర్, గన్ మెటల్ యాక్సెంట్లతో సంపూర్ణ బ్లాక్ థీమ్ లో చక్కగా రూపొందించిన విలాసవంతమైన ఇంటీరియర్స్, ఎంజి లైనప్కి మరో అదనపు స్టైలిష్ వెహికల్గా హెక్టర్ బ్లాక్ స్టోమ్ చేసిందన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు వడదెబ్బలపై రక్షణ చర్యలు చేపట్టండి



బాడంగి. ఏప్రిల్ 10. (మేజర్ న్యూస్)ఎండలు తీవ్రత అధికంగా ఉండడం వలన మహాత్మా గాంధీ జాతీయ భద్రతఉపాధి హామీ పథకంలో భాగంగా ప్రతిరోజు రెండు పుట్ల చెరువు పనులు చేస్తున్నటువంటి కూలీలకు ఎటువంటి వడదెబ్బలకు గురికాకుండా ఫీల్డ్ అసిస్టెంట్లు మరియు ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది రక్షణ చర్యలను చేపట్టాలని ఎంపీడీవో ఆంజనేయులు అన్నారు బుధవారం ఆయన ఆధ్వర్యంలో మండలంలోని ఫీల్డ్ అసిస్టెంట్లకు ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బందితో కలిసి సమీక్ష సమావేశమును నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి వంద రోజులు పని దినాలు కల్పించాలని పనిచేసే చోట టెంట్లు మెడికల్ కిట్లు మజ్జిగ మంచినీరు ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉండేటట్లు చూడాలని వేతనదారులకు పూర్తి వేతనం వచ్చేటట్లు ముందుగా అవగాహన కల్పించివారిచే పని చేయించాలి అని ఆయన పలు సూచనలు సలహాలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఏపీడిఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## పార్టీలో చేరిన నాయకులకు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే బడ్డుకొండ ఎంపీ బెల్లాన



పూసపాటిరేగ : మండలంలోని కొత్త కొప్పర్ల గ్రామంలో జనసేన కు చెందిన ఇనకోటి నాగబాబు తో పాటు అదే పార్టీకి చెందిన బావిశెట్టి నారాయణరావు వారి కుటుంబాలతో కలిసి ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ సమక్షంలో వైకాపా తీర్థాన్ని మంగళవారం రాత్రి పుచ్చుకున్నారు. వీరితోపాటు ఎమ్మెల్యే బడ్డుకొండ, ఎంపీ బెల్లాన పార్టీ కందువాలను వేసి సాదరంగా ఆహ్వానించారు. వీరితోపాటు వారి కుటుంబాలు కూడా వైసిపి తీర్థం పుచ్చుకోవడంతో వారందరికీ బడ్డుకొండ పార్టీ కందువాలను వేశారు. ఈ సందర్భంగా బడ్డుకొండ మాట్లాడుతూ తాను గత రెండుసార్లుగా నియోజకవర్గంలో ఉన్న రహదారులు, మత్స్యార్లకు కావలసిన శాశ్విత మౌలిక సదుపాయాలు కల్పించడంలో విశేషమైన కృషి చేసినట్లు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ ఐదేళ్ల కాలంలో ప్రపంచ యావత్తు కరోనా వంటే మహమ్మారి వచ్చి ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్న అయినప్పటికీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మేనిఫెస్టో ప్రకారం ప్రభుత్వ పథకాలు గాని, అభివృద్ధి కార్యక్రమాలు గాని ఎక్కడ ఆగలేదని, ఈసారి కూడా ఎన్నికల్లో తాను విజయం సాధించడం తధ్యమని, రాబోయేది వైసిపి ప్రభుత్వం అయినందున నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్న ధీమాను వ్యక్తం చేశారు.. ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ దేశంలోని ఏ రాష్ట్రం కూడా అందించని సంక్షేమ పథకాలు ఆంధ్రప్రదేశ్ లోనే అమలు అవుతున్నాయని, వాలంటీర్ల వ్యవస్థ ద్వారా ఇన్ని సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందిస్తుంటే చంద్రబాబు నాయుడు ఓర్వలేక ఎన్నికల సమయంలో వాలంటీర్ల ద్వారా పింఛన్ పంపిణీ చేయరాదన్న కుటీల పన్నాగంతో వృద్ధుల, దివ్యాంగుల ఉసురు తీసుకున్నారంటూ మండిపడ్డారు. వచ్చేది వైసీపీ ప్రభుత్వం అయినందున మరలా వాల్టీలు ద్వారానే పింఛన్ పంపిణీ తో పాటు అన్ని ప్రభుత్వ పథకాలు వాలంటీర్ల ద్వారా పంపిణీ చేసే కార్యక్రమం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చేపడుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. పార్టీలో చేరిన నారాయణరావు, నాగబాబు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎమ్మెల్యే బొడ్డుకొండ అప్పలనాయుడు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో పాటు ప్రజలందరికీ అందుబాటులో ఉంటారన్న ఆశా పాపం తోనే జనసేన ను వీడి వైకాపాతీర్థం పుచ్చుకునేందుకు సిద్ధపడిన విషయాన్ని ఈ సందర్భంగా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా సీనియర్ నేత కందుల రఘుబాబు, వైకాపా మండల కన్వీనర్ పతివాడ అప్పలనాయుడు, ఎంపీపీ ప్రతినిధి మహంతి శ్రీనివాసరావు, జడ్పిటిసి ప్రతినిధి మహంతి జనార్ధన రావు, ఏఎంసీ మాజీ చైర్మన్ ప్రతినిధి పుప్పాల లక్ష్మీనారాయణ, చిక్కాల సాంబ, బొల్లు రమేష్,, లంకలపల్లి రాజారావు తదితరులు పాల్గొన్నారు.

# సూర్య విజయనగరం

## పాఠశాలను సందర్శించిన ఎంఇఓ ప్రసాదరావు



%రేగిడి మేజర్ న్యూస్ మండలం మునకలవలస మండల పరిషత్ ఉన్నత పాఠశాలను ఎంఇఓ ప్రసాదరావు బుధవారం సందర్శించారు.పాఠశాలలో నిర్వహిస్తున్న టెస్ట్ ఆఫ్ ఇంగ్లీష్ యాస్ ఏఫారన్ లాంగ్వేజ్ పరీక్ష ను తనిఖీ చేశారు.ఈ పరీక్షలు నిర్వహించడంలో గల ప్రాధాన్యతను పిల్లలకు వివరించారు.అనంతరం పాఠశాలలో జరుగుతున్న నాడు నేడు పనులను పర్యవేక్షించి త్వరితగతిన పూర్తి చేయాలని హెచ్ ఎం కు సూచించారు.పాఠశాలలో వాటర్ బెల్ సమయము తప్పకుండా నిర్వహించాలని కోరారు.అకడమిక్ సంవత్సరానికి సంబంధించిన అన్ని పాఠ్యాంశాలు పూర్తి అయినట్లు గుర్తించి ఉపాధ్యాయులను అభినందించారు.

## రావివలసలో వైసీపీ ప్రచారం



చీపురుపల్లి ఏప్రిల్ 10 మేజర్ న్యూస్: మండలంలోని రావివలస పంచాయతీ రేగిడిపేట గ్రామంలో వైసీపీ నాయకులు బుధవారం ప్రచారం నిర్వహించారు. జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, మాజీ జడ్పీటీసీ సభ్యులు మీసాల వరహాలనాయుడు, రామలింగాపురం సొసైటీ అధ్యక్షులు పనస అప్పారావు ఆధ్వర్యంలో స్థానిక నాయకులుతో కలిసి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటికి ఇంటికి వెళ్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రతి ఒక్కరిని కరపత్రం అందించి కోరారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, వైసీపీ నాయకులు ఇంటి ఇంటికి వెళ్లి ప్రతి ఒక్కరిని కలిసి వారికి ప్రభుత్వం అందించిన పథకాలను వివరిస్తూ రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి, ప్రజా సంక్షేమం ధ్యేయంగా సీఎం జగన్ మోహన్ రెడ్డి పాలన సాగించారన్నారు. మళ్లీ వైఎస్ఆర్ పార్టీ ని అధికారంలోకి తీసుకువస్తేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయన్నారు. గత టిడిపి పాలనకు ఇప్పటి వైఎస్ఆర్ పార్టీ పాలనకు మధ్య తేడా గుర్తించాలన్నారు. గడిచిన ఐదు సంవత్సరాలలో అవినీతిరహిత వివక్ష లేని ప్రజా రంజక సంక్షేమ పాలన అందించారని, రానున్న ఎన్నికలలో చీపురుపల్లి శాసనసభ అభ్యర్థిగా బొత్స సత్యనారాయణని, విజయనగరం ఎంపీ అభ్యర్థిగా బెల్లాన చంద్రశేఖర్ ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో కర్లాం, రాయవలస వైసీపీ నాయకులు బాణాన శ్రీను, ఎంపీటీసీ కొమ్ము చిరంజీవి, రెల్లి శివ, పనస వెంకట్, పాతన రామారావు, యలకల నాగేశ్వరావు, తాడేల రమేష్, యలకల శ్రీరాములునాయుడు, యలకల సూరిబాబు, యలకల రమేష్, యజ్జుపురపు సన్యాసి, గవిడి రామకృష్ణ, నియోజకవర్గం సోషల్ మీడియా కో- కన్వీనర్ ప్రభాత్ కుమార్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 50 ఏళ్లకే పించన్లు

### మండల టీడీపీ అధ్యక్షులు తెంటురవిబాబు



బాడంగి. ఏప్రిల్ 10. (మేజర్ న్యూస్):తెలుగుదేశం పార్టీతోనే బీసీలందరకు 50 ఏళ్లకే సామాజిక భద్రతపింఛన్లు 4000 రూపాయలు ఇవ్వడం జరుగుతుందని మండల టిడిపి పార్టీ అధ్యక్షులు తెంటు రవి బాబు అన్నారు బుధవారం ఆయన ఆధ్వర్యంలో తెంటువలస గ్రామంలో జయహో బీసీ కార్యక్రమమును నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు టిడిపి పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రెటరీ పాలవలస గౌరు విజయనగరం పార్లమెంటు బిసి సాధికారత కొప్పల వెలమ జిల్లా కన్వీనర్ కొల్లి అప్పలనాయుడు వైస్ ఎంపీపీ టు సింగిరెడ్డి భాస్కరరావు మాజీ ఎంపీపీ బొంతు త్రినాధ మాజీ వైస్ ఎంపీపీ పెంట సత్తిబాబు గ్రామ సర్పంచు తెంటు చిరంజీవి రావు కార్యదర్శి ఎల్ సత్యం సర్పంచ్ ఆవు సత్యనారాయణ తదితరులు పాల్గొని ప్రసంగించారు బీసీలందరకు ప్రత్యేకమైనటువంటి రిజర్వేషన్లను తీసుకువచ్చి అన్ని రంగాల్లో నా బీసీలకురిజర్వేషన్లు కల్పిస్తారని బీసీ కార్పొరేషన్లను ఏర్పాటు చేసి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి సబ్సిడీపై రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని సూపర్ సిక్స్ పథకాలతో చంద్రబాబు నాయుడు మహిళలకు పెద్దపీట వేశారని కావున ప్రజలందరూ తప్పనిసరిగా ఎన్నికల్లో టిడిపి పార్టీకి సైకిల్ గుర్తుపై ఓటు వేసి బేబీ నాయనను ఎమ్మెల్యేగా ఎన్నుకొని అనుభవజ్ఞులైన విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు నాయుడు ను ముఖ్యమంత్రిని చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో వారితో పాటు టిడిపి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు

## దేవదలలో వైసిపి ఎన్నికల ప్రచారం.



రేగిడి మేజర్ న్యూస్, మండలం దేవదల గ్రామంలో బుధవారం వైసిపి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఎంపి అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్, ఎంఎల్ఏ అభ్యర్థి తలే రాజేష్ లు ఇంటింటికి వెళ్లి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించారు.మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి, ఎంఎల్ఏ అభ్యర్థి లకు ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు కె.వి సూర్య నారాయణ,మండల వైస్ ఎంపిపిలు టంకాల అచ్చెన్నాయుడు, వావిలపల్లి జగన్మోహన్ రావు,కరణం శ్రీనివాసరావు, కెంబూరు వెంకటేశ్వరరావు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అందుబాటులో ఉండే వారినే ఆశీర్వదించండి

### ఎన్నికల తర్వాత జనసేన అభ్యర్థి అమెరికాకు వెళ్లడం ఖాయం -కొప్పెర్ల ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే బడ్డుకొండ వెల్లడి



పూసపాటి రేగ : ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గానికి ఫాలో అభివృద్ధి కార్యక్రమాల్లో పనిచేసిన తనను మూడోసారి ఆశీర్వదిస్తే నియోజకవర్గాన్ని మరింత ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని నెల్లిమర్ల నియోజకవర్గం వైకాపా అభ్యర్థి, బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని కొత్త కొప్పెర్ల, పాత కొప్పెర్ల గ్రామాల్లో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బడ్డు కొండ మాట్లాడుతూ కొందరు ఎన్నికల సమయంలోనే పోటీ చేసి ప్రజల మధ్యన కనబడతారని, ఎన్నికల తర్వాత తట్టా బుట్టా సర్దుకుని అమెరికా వెళ్ళిపోవడం ఖాయం అంటూ జనసేన తరపున పోటీ చేస్తున్న లోకం మాధవి పై విమర్శలను వ్యక్తం చేశారు. తాను గతంలో జిల్లా పరిషత్ చైర్మన్ గా, రెండుసార్లు ఎమ్మెల్యేగా నియోజకవర్గంలో శాశ్వతమైన అభివృద్ధి కార్యక్రమాలను చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రజల వద్ద గుర్తు చేశారు. మరోసారి వైసీపీని గెలిపిస్తే విశాఖ రాజధానితో పాటు భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం ద్వారా అనేకమందికి ఉపాధి కలిగించవచ్చు నన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. లోకం మాత్రమే అందించే 30 రూపాయలు విలువ చేసిన బకెట్లు కన్నా ప్రభుత్వ అందించే సంక్షేమ పథకాలు విలువైన వన్న విషయాన్ని లోకం మాధవికి తెలియదా అని విమర్శించారు. లోకం మాధవి ఓటర్లకు ప్రలోపెట్టేందుకు పలుతాయిలాలను ఎరగా చూపుతోందని ఓటర్లు ఆ తాయిలాలను తీసుకొని వైకాపా కి మాత్రం ఓట్లు వేసి విజయం చేకూర్చాలని ఈ సందర్భంగా వాటర్ లను కోరారు. ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన ఎమ్మెల్యే బడ్డుకొండకు ఈ సందర్భంగా భారీగా స్వాగతం పలికారు. బాణా సంచాలతో పాటు ఎమ్మెల్యే బొడ్డుకొండకు పోల వర్షాన్ని కురిపించారు. మహిళలు హారతులు పట్టి విజేతలకాన్ని దిద్దేందుకు పోటీ పడ్డారు. ఈ కార్యక్రమంలో వైకాపా సీనియర్ నేత కందుల రఘుబాబు, మహంతి శ్రీనివాసరావు, జడ్పిటిసి ప్రతినిధి మహంతి జనార్ధన రావు, ఏఎంసీ ప్రతినిధి చిక్కాల సాంబ, నాయకులు పుప్పాల లక్ష్మీనారాయణ, దాడిశెట్టి త్రినాధ రావు, సర్పంచులు కోట్ల రఘు,గణేష్, లంకలపల్లి రాజారావు, బొల్లు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశయ సేవా సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రం



చీపురుపల్లి ఏప్రిల్ 10 మేజర్ న్యూస్: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల పక్కన ఆశయ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. వేసవి కాలంలో ప్రతి సంవత్సరం చలివేం ద్రం ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి ఒక్కరికి దాహార్తిని తీర్చడమే లక్ష్యంగా ప్రతి రోజు తాగునీరు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రారంభంలో భాగంగా మజ్జిగ పంపిణీ చేసినట్టు ఆశయ సంస్థ అధ్యక్షులు రెడ్డి రమణ తెలిపారు. వేసవికాలంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎండలు వున్నప్పుడు బయటకు వెళ్లకుండ వుండలని, వడదెబ్బ తగిలిన వ్యక్తి ని తర్వాగా నీడగల ప్రదేశానికి చేర్చాలని చల్లని నిటితో తుడవాలన్నారు. నీటి శాతం వున్న పండ్లను, ఎక్కువ నీరు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశయ సంస్థ సభ్యులు మణికంత, శివ, యువత పాల్గొన్నారు.

## టీడీపీ నుంచి వైసీపీలో 80 కుటుంబాలు చేరికలు



రామభద్రపురం మేజరు న్యూస్ మండలం లో ఆరికతోట గ్రామానికి చెందిన సుమారు 80 కుటుంబాలు పెంకి బిమయ్య ఆధ్వర్యంలో రామభద్రపురం మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయనికి విచ్చేసి బొబ్బిలి శాసన సభ్యులు శంబంగి వెంకట చిన అప్పలనాయుడు సమక్షంలో తెలుగుదేశం పార్టీని వీడి వైస్సార్సీపీ తీర్థం పుచ్చుకున్నారు.వారికి ఎమ్మెల్యే శంబంగి పార్టీ కండువా వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానం పలికారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన వ్యక్తులు మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం టిడిపి నాయకులు ప్రలోభాలకు గురిచేసి కండువాలు వేయించి పార్టీలో చేర్చారు అని తెలిపారు. మేమంతా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు,చేస్తున్న అభివృద్ధి పనులకు మెచ్చి,స్థానిక ఎమ్మెల్యే శంబంగి పనితీరును మెచ్చి స్వచ్ఛందంగా పార్టీలో చేరమన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంబంగి మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు,జడ్పీటీసీ అప్పికొండ సరస్వతి,వైస్ ఎంపీపీ పెంకి శేఖర్,మండల జెసిఎస్ కన్వీనర్ చింతల సింహాచలం,వైసీపీ నాయకురాలు నిర్మలమ్మ ,బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రాయలు,కిర్ల శేఖర్,పైడిరాజు,తదితరులు పాల్గొన్నారు.బి

# సూర్య పార్వతీపురం

### నీటి ఎద్దడి నివారణకు

## కార్యాచరణ ప్రణాళిక

పార్వతీపురం, ఏప్రిల్ 10 : జిల్లాలో నీటి ఎద్దడి నివారణకు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేశామని జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు తెలిపారు. వివిధ దినపత్రికలలో నీటి ఎద్దడిపై ప్రచురితమైన వార్తలపై ఆయన స్పందిస్తూ జిల్లాలో ప్రస్తుతం అన్ని గ్రామాల్లో సరిపడా నీటి లభ్యత ఉందన్నారు. జిల్లాలో 44 గ్రామాలలో నీటి ఎద్దడి ఉండగలదని అంచనా వేయడం జరిగిందని ఆ మేరకు రూ.23.90 లక్షలతో రవాణా చేయుటకు కార్యాచరణ ప్రణాళికలు తయారు చేశామని వివరించారు. అవసరం మేరకు వెంటనే ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయగలమని ఆయన పేర్కొన్నారు. పాలకొండ మండలం అంపిలి గ్రామం, భామిని మండలం డొంకుల గూడ, సీతంపేట మండలం జొన్నగూడ, జియ్యమ్మ వలస మండలం తాలదుమ్మ, కురుపాం మండలం, ఇతర మండలాల్లో జల జీవన్ మిషన్ క్రింద అనేక గ్రామాల్లో పనులు చేపట్టామని, కొన్ని పనులు త్వరలో పూర్తి కాగలవని ఆయన చెప్పారు.

## స్ట్రాంగ్ రూం లను పరిశీలించిన కలెక్టర్, ఎస్ పి

పాలకొండ, మేజర్ న్యూస్ పాలకొండ నియోజకవర్గం స్ట్రాంగ్ రూం ను బుధవారం పోలీసు సూపరింటెండెంట్ విక్రాంత్ పాటిల్ తో కలసి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి నిశాంత్ కుమార్ తనిఖీ చేశారు. పాలకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నియోజక వర్గం స్ట్రాంగ్ రూం ను ఏర్పాటు చేశారు. స్ట్రాంగ్ రూం వద్ద భద్రతా ఏర్పాట్లు, ఇవిఎం లు భద్రపరచుటకు అనుసరిస్తున్న ప్రణాళికలు, సీసీ కెమెరాలు ఏర్పాటు తదితర అంశాలను పరిశీలించారు. పోలింగ్ అనంతరం వచ్చే వాహనాల ప్రవేశం, పార్కింగ్, బయటకు వెళ్ళే మార్గాలను తనిఖీ చేశారు. ఎన్నికల సామగ్రి పంపిణీ సమయం లో పాటించాల్సిన అంశాలను ఆయన సూచించారు. పోలింగ్ సిబ్బందికి సరైన కౌంటర్ లు ఏర్పాటు చేసి ఎటువంటి సందేహాలకు తావు లేకుండా చూడాలని ఆయన ఆదేశించారు. అనంతరం సీతంపేటలో పోలీసు స్టేషన్ ను తనిఖీ చేసి బందోబస్తు సంసిద్ధతను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో సీతంపేట ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి మరియు పాలకొండ శాసన సభ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి కల్పనా కుమారి, తహసీల్దార్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# జగనన్న పాలనకు మద్దతు పలకండి

### సంక్షేమ పథకాలు అభివృద్ధి కావాలంటే ఫ్యాన్ గుర్తుకే ఓటెయ్యండి

### సాలూరు ఎమ్మెల్యే అభ్యర్థి రాజన్న దొర పిలుపు



సాలూరు ఏప్రిల్ 10 మేజర్ న్యూస్.. రాష్ట్రంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆకాంక్షల మేరకు అన్ని వర్గాల ప్రజల కష్టాలు తీరాలంటే జగన్మోహన్ రెడ్డి పాలనకు మద్దతు పలకాలని మరోమారు రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకుని సంక్షేమ పథకాల కొనసాగింపుకు రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేయాలని ఉప ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సాలూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పీడిక రాజన్న దొర పిలుపునిచ్చారు. బుధవారం సాలూరు నియోజకవర్గం పరిధిలోని నాలుగు మండలాలు సాలూరు మున్సిపల్ కార్యకర్తలు నాయకులు శ్రేణులతో సమన్వయం చేసుకుంటూ పెద్ద ఎత్తున సిద్ధం సభను విజయవంతంగా నిర్వహించారు. సభకు ముఖ్యఅతిథిగా అరకు పార్లమెంటు పార్టీ అభ్యర్థి గుమ్మ తనుజారాణి హాజరుకాగా నియోజకవర్గ పరిధిలోని అధిక సంఖ్యక నాయకులు కార్యకర్తలు మేళ తాళాలతో మామిడిపల్లి గ్రామంలో చేపట్టిన సిద్ధం సభను హొరెత్తించారు. సభలో మొక్కుబ జడ్పిటిసి సభ్యులు వైఎస్ఆర్పిపి సీనియర్ నాయకులు మావుడి శ్రీనివాసరావు , జడ్పీటీసీలు, ఎంపీపీలు, పార్టీ పెద్దలు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలుకుతూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించుకు రావాలని ఆ గెలుపుతోనే రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డికి మద్దతు తెలుపుదామని పిలుపునివ్వడంతో హాజరైన అసంఖ్యాక ప్రజానీకం చప్పట్లతో కరతాల ధ్వనులతో సంఘీభావం తెలుపుతూ సభకు అందాన్ని తెచ్చారు. ఎంపీ అభ్యర్థిని తనుజారాణి మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలను గుర్తుంచుకొని పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలతో పాటు ఎంపీగా తనకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని బాధ్యతలు చేపట్టిన మరుక్షణం నుండి ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ తమ వంతు సేవలు చేస్తూ ఇచ్చిన పదవికి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. వైద్యురాలుగా కాకుండా విద్యార్థి ఎకరాలుగా పార్లమెంట్ పరిధిలోని సమస్యలు అన్నిటిపై అవగాహన ఉందని ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకొని వారి ఆలోచన మేరకు పెద్దల సహకారంతో చిత్తశుద్ధితో గెలిపిస్తే సర్వ వేళలో అందుబాటులో ఉంటూ అంకితభావంతో పనిచేస్తానని భరోసా పలికారు. పీడిక రాజన్న దొర అధ్యక్ష ఉపన్యాసం చేస్తూ ఫ్యాన్ గుర్తు అంటేనే కూటమి పార్టీలో గుండెలు అదురుతాయని గత రెండు దశాబ్దాలుగా నియోజకవర్గ ప్రజలు తనకు అవకాశం ఇచ్చి జై కొట్టారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాజకీయాలతో సంబంధం లేకుండా అన్నివేళలా ప్రజల సమస్యల పరిష్కారానికి ముందున్నానని ఎక్కడా బేషజాలకు పోకుండా ఒక సామాన్య గిరిజనుడుగా నిలిచానని గిరిజన ప్రాంతాలతో పాటు మైదాన ప్రజలు కూడా తనను ఆదరిస్తున్నారని ఇదే క్రమంలో రాను ఎన్నికల్లో కూడా ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మరోక అవకాశాన్ని కట్టబెట్టాలని అభ్యర్థించారు. పాటు మైదాన ప్రాంతాలలో రోడ్లు కాలువలు డ్రైనేజీల నిర్మాణానికి వేల కోట్లు వెచ్చించి ప్రాధాన్యత ఇచ్చినట్లు విద్యా వైద్య వ్యవసాయ రంగాల అభివృద్ధితోపాటు రైతాంగం సమస్యల పరిష్కారానికి ఎన్నో చర్యలు చేపట్టినట్లు గుర్తు చేశారు. జగన్మోహన్ రెడ్డి సీఎం ఆలోచన విధానాలతో రాష్ట్రంలో 20 పైబడి సంక్షేమ పథకాలు అమల్లోకి తీసుకువచ్చారని కరోనా కష్టకాలంలో రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు తలెత్తినప్పటికీ వెరవకుండా పథకాల అమలకు పెద్దపీట వేశారని గుర్తు చేస్తూ రాబోయే ఎన్నికల్లో తెదేపా కూటమి మాయమాటలకు మభ్యపెట్టే ప్రయత్నాలకు ప్రజలు లొంగకుండా మరో అవకాశాన్ని జగన్ రెడ్డికి ఇవ్వాలని లేని పక్షంలో సంక్షేమ పథకాలు అభివృద్ధి కుంటు పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు

## మన్యంలో రాజన్నకు నీరాజనం

### సాంప్రదాయ నృత్యాలతో స్వాగతం

పాచిపెంట, ఏప్రిల్ 10 మేజర్ న్యూస్.. సాలూరు నియోజకవర్గ వైఎస్ఆర్పిపి ఎమ్మెల్యే అభ్యర్థి పీడిక రాజన్న దొరకు, అరకు ఎంపీ అభ్యర్థిని గుమ్మ తనుజారానికి నియోజకవర్గంలోని మండలాల్లో ప్రజలు వినూత్న రీతిలో స్వాగతం పలుకుతూ నాయకులను సంబరమాచర్యాలతో ముంచెత్తారు. బుధవారం సాలూరు మండలంలోని మామిడిపల్లి గ్రామ శివారులో నియోజకవర్గ పరిధిలోని వైఎస్ఆర్పిపి నాయకులు శ్రేణులతో కలిసి వీరిరువురు సమన్వయ సమావేశాన్ని సిద్ధం సభను నిర్వహించారు. సభకు విచ్చేస్తుండగా మామిడిపల్లి గ్రామానికి మూడు కిలోమీటర్ల బారిన వాహన శ్రేణి వెంట రాగా ద్విచక్ర వాహనాలతో యువత కొనసాగింపుగా తీసుకువెళ్లగా గిరిజన మహిళలు మైదాన ప్రాంత వర్గాలు ఎక్కడికక్కడే హారతులు దీవెనలు పలుకుతూ వినూత్న రీతిన స్వాగతాన్ని పలకడంతో నాయకులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. దాదాపుగా సమావేశానికి 6000 పైబడి ప్రజలు హాజరై సభా ప్రాంగణానికి ప్రత్యేక ఆకర్షణగా జంసా నృత్యాలు మేళ తాళాలు నిలిచాయి. సభ ఆద్యాంతం ప్రజలు చప్పట్లు నినాదాలతో హొరెత్తించారు.

# సెక్టార్ అధికారుల పాత్ర కీలకం



సాలూరు, ఏప్రిల్ 10 : ఎన్నికలలో సెక్టార్ అధికారుల పాత్ర కీలకమని పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి మరియు సాలూరు శాసన సభ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి సి. విష్ణు చరణ్ అన్నారు. సాలూరు లో ఎన్నికల సెక్టార్ అధికారులు, బూత్ స్థాయి అధికారులు, గ్రామ రెవిన్యూ అధికారులు, గ్రామ సచివాలయం సిబ్బందితో బుధవారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సెక్టార్ అధికారి తన పరిధిలో పోలింగ్ కేంద్రాలు, రూట్ లను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. వాహనాల రాకపోకలు, ఇతర అంశాలపై స్పష్టమైన అవగాహన ఉండాలని ఆయన స్పష్టం చేశారు. సమాచారం వేగంగా అందించుటకు చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. ప్రతి సెక్టార్ అధికారి ముందుగానే పరిశీలన చేయాలని ఆయన ఆదేశించారు. కోటియా ప్రాంత ఎన్నికలను గూర్చి మాట్లాడుతూ ఓటర్లు స్వేచ్ఛగా, స్వచ్ఛందంగా ఓటు వేయడానికి ఇరు జిల్లాల యంత్రాంగం అంగీకరించాయని చెప్పారు. ఈ మేరకు అవకాశం కల్పించాలని స్పష్టం చేశారు. “ఓటర్లు తమ ఇచ్చానుసారం ఓటు వేస్తారని, ఇది చారిత్రాత్మకంగా కొనసాగుతోందని ఆయన అన్నారు. కోరాపుట్ జిల్లా యంత్రాంగం సహకరించేందుకు అంగీకరించిందని ఆయన చెప్పారు. దీనిపై సంబంధిత బూత్ స్థాయి అధికారులు, గ్రామ రెవిన్యూ అధికారులు శ్రద్ధ వహించాలని అన్నారు. 12, 13, 15 తేదీల్లో నిర్వహించే ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారుల శిక్షణా కేంద్రం – ప్రభుత్వ డిగ్రీ కళాశాలను తనిఖీ చేశారు. అనంతరం దండిగాం చెక్ పోస్టును తనిఖీ చేశారు.

# పాతపట్నం ఇండిపెండెంట్‌గా కలమట పోటీ ?

### అభ్యర్థిగా గోవిందరావు ను మార్చే ప్రసక్తి లేదని
### స్పష్టం చేసిన అధినేత చంద్రబాబు
### నియోజకవర్గ కేంద్రమైన పాతపట్నం లో భారీ ర్యాలీ
### చేయాలని నిర్ణయం

కొత్తూరు ఏప్రిల్ 10(మేజర్ న్యూస్ ) పాతపట్నంనియోజకవర్గం నుంచి మాజీ ఎమ్మెల్యే కలమటవెంకటరమణ ఇండిపెండెంట్ గా పోటీ చేయ నున్నారు. కొత్తూరు మండలం మాతల లో ఐదు మండలాలకు చెందిన సుమారు వందమంది ముఖ్య నేతలతో బుధవారం ఆయన క్యాంపు కార్యాలయం లో ఏర్పాటు చేసిన అంతర్గత సమావేశం లో కార్య కర్తలు, నేతలు అభీష్టం మేరకు ఈ నిర్ణయం తీసుకొన్నట్లు ఆయన అనుచరులు ద్వారా తెలిసింది.ఈ నెల12తేదిన నియోజకవర్గ కేంద్రమైన పాతపట్నంలో భారీ ఎత్తున ఊరేగింపు నిర్వహించిన తర్వాత బహిరంగసభ ఏర్పాటు చేయాలని



నిర్ణయించారు.సమావేశానికి హాజరైన ముఖ్య నేతలందరు కలసిఇండిపెండెంట్ గా పోటీ చేయాలని ఒత్తిడి చేశారనిసమాచారం.ఉగాది రోజున శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్నాయుడు తో కలసికలమట వెంకటరమణ మంగళగిరి పార్టీ కార్యాలయంలోపార్టీ అధినేత చంద్రబాబు నాయుడుతో కలసి అభ్యర్థి మార్పుపై చర్చించిన్నట్లు తెలిసింది.పాతపట్నం అభ్యర్థి మామిడి గోవిందరావును మార్పుచేసే ప్రసక్తి లేదని యంపి రామ్మోహన్నయుడుసమక్షంలో లో కలమటకు చంద్రబాబు స్పష్టంగాచెప్పినట్లు వెళ్ళడైంది. పార్టీ అభ్యర్థి మామిడి గోవిందరావువిజయానికి కృషి చేయాలనీ చంద్రబాబు వారిద్దరికి చెప్పినట్లు విశ్వాసనీయ సమాచారం.పార్టీ అధికారం లోనికి వచ్చిన వెంటనే కలమట సాగర్ కు ఉన్నత మైన స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చినట్లుతెలిసింది. మంగళగిరి నుండి వచ్చిన వెంటనే మాతల లో ఆయన క్యాంపు కార్యాలయం లో నియోజకవర్గం పరిధి లో గల ఐదు మండలాలకచెందిన ముఖ్య నేతలతో అత్యవసర సమావేశంఏర్పాటు చేశారు. ఈ సమావేశం లో కార్యకర్తలఅభీష్టం మేరకు ఇండిపెండెంట్ గా పోటీ చేయడంతథ్యం మని, నామినేషన్ వేసిన తర్వాత బి ఫారం వస్తే పార్టీ తరుపున లేనట్టైతే ఇండిపెండెంట్ గా కొనసాగుతామని సమావేశం లో వెల్లడించినట్లు తెలిసింది

## ఇంటింటి ప్రచారాలకు అనుమతి అవసరం లేదు

**జిల్లా ఎన్నికల అధికారి మనజీర్ జిలాని సమూన్**



శ్రీకాకుళం, ఏప్రిల్ 10 (మేజర్ న్యూస్) : ఇంటింటి ప్రచారానికి ముందస్తు అనుమతి అవసరం లేదని, స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించి ఆయా రాజకీయ పార్టీలు ఇంటింటి ప్రచారం నిర్దేశిత వేళల్లో ఎప్పుడైనా చేపట్టవచ్చని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మనజీర్ జిలాని సమూన్ స్పష్టం చేశారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం సాయంత్రం 41వ వారపు సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల కమిషన్ నూతన నిబంధనల ప్రకారం ఇంటింటి ప్రచారాలకు ఎలాంటి అనుమతి అవసరం లేదని, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎలాంటి సమస్యలున్నా తమకు తెలియజేయాలని, వాటి పరిష్కారానికి ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని వివరించారు.ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై ఇప్పటివరకు 972 వివిధ ఫిర్యాదులు రాగా వాటిని క్షుణ్ణంగా పరిశీలించి చర్యలు తీసుకున్నామన్నారు. ఏప్రిల్ 18వ తేదీ నుంచి 25వ తేదీ వరకు నామినేషన్ల ప్రక్రియ ఉంటుందని, నామినేషన్ల పరిశీలన ఏప్రిల్ 26వ తేదీన, ఉపసంహరణకు ఏప్రిల్ 29 చివరి తేదీ అని తెలిపారు. రాజకీయ పార్టీలు అనుమతుల కోసం సువిధ, ఎన్కోర్ యాప్ లలో దరఖాస్తు చేసుకోవచ్చని, అనుమతులను ఎలాంటి ఆలస్యం లేకుండా మంజూరు చేస్తున్నామన్నారు. ఇందులో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా సంబంధిత అధికారులను సంప్రదించాలని, 85 ఏళ్లు పైబడిన, వికలాంగులు, మంచానికే పరిమితమైన వారికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించామని, ఇది తప్పనిసరి కాదని, మే 12వ తేదీ వరకు హెూమ్ ఓటింగ్ సౌకర్యంనకు వీరికి అవకాశం ఉంటుందన్నారు. ఎన్నికలను స్వేచ్ఛగా, సజావుగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సహకారం అవసరమన్నారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం. గణపతి రావు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు రౌతు శంకరరావు (వైయస్సార్సీపీ), పిఎంజే. బాబు (టిడిపి), సురేష్ సింగ్ (బిజెపి), లాస సోమేశ్వరరావు (బి.ఎస్.పి), దేశళ్ళ గోవింద మల్లిబాబు (కాంగ్రెస్), రట్టి ప్రకాశరావు (సిపిఎం), ఎన్నికల విభాగం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనుల వద్ద నీరు, నీడ ఉండాలి



మెలియాపుట్టి. ఏప్రిల్ 10. మేజర్ న్యూస్:వేసవి తీవ్రత దృష్ట్యా ఉపాధి హామీ పనుల వద్ద నీరు, నీడ అందుబాటులో ఉండాలని ఉపాధి ఏపీవో రవి అన్నారు. బుధవారం మెలియాపుట్టి ఉపాధి కార్యాలయంలో ఉపాధి సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామ పంచాయతీలలో ఉపాధి హామీ పనులు ప్రారంభించాలని 150 మందికి తగ్గకుండా వేతన దారులు హాజరయ్యేలా చూడాలన్నారు. సక్రముగా కొలతలు ఇచ్చి పెంచిన వేతనం అందేలా చూడాలన్నారు.. ఉపాధి సిబ్బందికి పలు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఈసీ ఆదినారాయణ రెడ్డి, టిసీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు శ్రీరామ్ చాణుక్య, సింహాచలం, భాస్కర్ రావు, తదితరులు ఉన్నారు.

## తోడులేని వృద్ధునకు
## సిక్కోలు స్వచ్ఛంద సేవాసమితి సహాయం



నరసన్నపేట ఏప్రిల్ 10 (మేజర్ న్యూస్ ) శ్రీకాకుళం జిల్లా, పోలాకి గ్రామం గంగివలస కోలనికి చెందిన పిట్ట. అప్పయ్య(అప్పన్న) వయసు డబ్బై రెండు, ఇతనికి ఇద్దరు కూతుళ్ళు మాత్రమే ఉన్నారు. ప్రభుత్వం నుండి వచ్చే పింఛను నగదుతో, గ్రామంలో నివాసముంటున్నారు. ఇప్పుడు అతని నడుము దగ్గర ఒక కాలు జాయింట్ పడిపోయింది. అలాగే రెండో కాలు కూడా కనీసం సహకరించకపోవటంతో చాలా వైద్యాశాలాలు తిరిగారు కానీ ఫలితం లేకపోయింది. అతనికి గుండె సంభదిత సమస్యలు కూడా ఉన్నాయని, శస్త్ర చికిత్స చేయలేమని వైద్యులు చెప్పటంతో అతడిని చూసుకునేందుకు కుమార్తెలకు కూడా స్థోమత లేక, భర్త పిల్లలును వదిలి తండ్రి గారికి, వంతులు వారిగా సేవలు చేస్తున్నారు. అతనికి మందులు కోసం, జీవనం కోసం పింఛను సరిపోక ఇబ్బందులు పడుతున్నారు. అతను పడుకునేందుకు మంచం కూడా లేక తెలిసినవారిదగ్గర అడిగి తీసుకున్నారు. సిక్కోలు స్వచ్ఛంద సేవసమితి చేస్తున్న సేవలు గూర్చి తెలుసుకుని సంప్రదించగా, తక్షణమే స్పందించిన సభ్యులు ఈ రోజు సంస్థ తరుపున 5 వేల రూపాయలతో పాటు, నిత్యావసర సరుకులను అందించారు.ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు డా.బ్రహ్మం, అనిల్, గోపి తదితరులు పాల్గున్నారు.

# ఇండియా కూటమి అభ్యర్ధిని గెలిపించండి.

### సిపిఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ

నరసన్నపేట ఏప్రిల్ 10 (మేజర్ న్యూస్ ) నరసన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యాలయంలో ఇండియా కూటమి ముఖ్య నాయకుల సమావేశం జరిగినది. ఈ కార్యక్రమానికి ఇండియా కూటమి నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మంత్రి నరసింహమూర్తి అధ్యక్షత నిర్వహించిన ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని అన్నారు. బిజెపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎస్సీ, ఎస్టి, మైనార్టీలపై దాడులు పెరిగాయని అన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా ప్రైవేటు వ్యక్తులకు దారాదత్తం చేశారని ఆయన విమర్శించారు. రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, విభజన హామీలు అమలు చేయడంలో బిజెపి ప్రభుత్వం విఫలమైందని అలాంటి పార్టీతో వత్తాసు పలుకుతున్న వైసిపి, ఎన్డీఏ కూటమి పార్టీలు తెలుగుదేశం, జనసేన పార్టీలను కూడా ప్రజలు బుద్ధి చెప్పాలని నియోజకవర్గంలో ఇండియా కూటమి బలపరిచిన అభ్యర్థిని అత్యధిక



మెజారిటీతో గెలిపించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొన్న శ్రీనివాసరావు,సారవకోట మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎల్ .సింహాచలం, జాలుమూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటరమణ, నియోజకవర్గ కాంగ్రెస్ కమిటీ సమన్వయకర్త మామిడి సత్యనారాయణ, సిపిఐ నరసన్నపేట నాయకులు ఆర్. అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# మేలు చేసిన ప్రభుత్వానికి అండగా ఉండండి.

**- అభివృద్ధి, సంక్షేమ పాలనకు మద్దతునివ్వండి**
**- వైసీపీ సీఈసీ సభ్యురాలు ధర్మాన పద్మ ప్రియ**

నరసన్నపేట ఏప్రిల్ 10 (మేజర్ న్యూస్) :మేలు చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనకు అండగా నిలబడి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మళ్లీ జగనన్న సంక్షేమ ప్రభుత్వానికి పట్టం కట్టాలని రాష్ట్ర బీసీ సెల్ జోనల్ ఇంచార్జ్, నరసన్నపేట నియోజకవర్గం యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య, సీఈసీ సభ్యురాలు ధర్మాన పద్మప్రియ లు పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం చిక్కాల వలస, సుందరాపురం పంచాయతీల్లో ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఎన్నికల ముందు దొంగ హామీలతో మీ ముందుకు వస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకుల మాటలు నమ్మవద్దని హితువు పలికారు. మీ కుటుంబానికి మేలు చేకూర్చిన మనసున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనకు మద్దతు తెలపాలని కోరారు. ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ధర్మాన కృష్ణదాస్ ను అలాగే ఎంపీ అభ్యర్థి గా పోటీ చేస్తున్న పేరాడ తిలక్ ను ఆశీర్వదించాలని వీరు కోరారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల్లో చేపట్టిన ప్రజలు నుండి విశేష స్పందన లభించింది. ఈకార్యక్రమంలో ఎంపీపీ ఆరంగి మురళీధర్, జెడ్పీటీసీ చింతు రామారావు పిఎసిఎస్ అధ్యక్షులు పోన్నాన దాలినాయుడు పొందర కార్పొరేషన్ చైర్మన్ రాజాపు అప్పన్న మండల



పార్టీ అధ్యక్షులు లుకలాపు రవి కుమార్, ఉపాధ్యక్షుడు బగ్గ రమణయ్య, జిల్లా ప్రచార కార్యదర్శి బార్ల వేణుగోపాలరావు, మండలం యువజన విభాగం అధ్యక్షుడు పాగోటి గోవిందరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు పోట్నూరు సాయిప్రసాద్, పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు బుద్దల రాజశేఖర్, స్థానిక నాయకులు మొయ్యి లక్ష్మునాయుడు, ఎంపీటీసీ పోగోటి గౌతమి భరద్వాజ్, సర్పంచులు ఎంపీటీసీలు, నరసన్నపేట మండల పార్టీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ లీజు చెల్లించక పోయినా ఆగని చేపల వేటలు !

వంగర ఏప్రియల్ 10 మేజర్ న్యూస్ మడ్డువలస డ్యాం కి మూడు ఫసలీలకి చెల్లించ వలసిన లీజు బకాయి సొమ్ము రూ.42.50 లక్షల ఇప్పట్లో మత్స్య కార సొసైటీ చెల్లించేనా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.గత రెండు ఫసలీలకు సంబందించిన రెండేల్లు గా ప్రభుత్వ లీజు నిధులుఇప్పటికే రూ. 26.50లక్షలు చెల్లించ వలసి ఉంది.అవేమీ లేకపోవటంతో,ఈ జూన్ కల్లా మరో మూడవ ఫసలీ డబ్బు మరో రూ. 16 లక్షలు వరకూ మత్స్య కార సొసైటీ సంగం చెల్లించ వలసి ఉంది. మూడు ఫస లీలకు మొత్తం రూ.42.50 లక్షల వరకూ ప్రభుత్వానికి లీజు నిధులు చెల్లించ వలసి ఉంటుంది.అయినప్పటికీ మడ్డువలస డ్యాం లోమత్స్య సంపదను లీజు చెల్లించకుండాదోచు కుంటున్నారన్నఆరో పణలున్నాయి. ఏఎడాధికాయేడాది లీజు చెల్లించిన తరువాతనే డ్యాం లో చేపల వేటలను మత్స్య కారులు,బయట నుండి వచ్చిన బుట్టవేట గాల్లు వేట చేసుకోవలసి ఉంది.ఇక్కడ అవేమీపట్టించుకోవటం లేదు.ప్రభుట్వానికి లీజు చెల్లించినా!చెల్లించక పోయినా డ్యాం లో వేటలు ఆగవు.లీజు చెల్లించకుండానే ప్రస్తుతం రొయ్యిల వేటలు గోప్యంగా జరుగు తున్నట్లు తెలిసింది. లీజు చెల్లించి డ్యాంలో వేటలు చేయవలసి ఉన్నప్పటికీ గత రెండేల్లు గా ఇక్కడ ఆ సాంప్రదాయాన్ని పటించటంలేదు. మడ్డువలస డ్యాం లో బయట నుంచి వచ్చిరొయ్యలు వేటాడే బుట్ట లు వారిని ఎక్కడ నుంచో రప్పించి ఇక్కడ ప్రత్యేకంగా రెయ్యిలను అక్రమార్కులుతో ఇస్టాను సారంగా వేటలు చేయిస్తూ విలువైన రెయ్యిలు తదితర మత్స్య సంపదను అక్రమంగా విక్రయిస్తూ సొమ్ములు చేసుకొని జేబులు నింపు కొంటున్నార బయట నుండి వచ్చినవారు ఎవరి అనుమతితో బుట్టల తో వేటలు చేసి ప్రత్యేకంగా రొయ్యలు పట్టుకొని జేబులు నింపుకొంటు న్నారన్న దానిపై సర్వత్రా విమర్షలు వినిపిస్తున్నాయి. లీజుచెల్లించకుండా ఎలా చేయిస్తున్నారోసంబంధిత అధికారులు బయట పెట్టాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.ఈవిధంగా గత రెండున్నరేల్ల నుండియు డ్యాంలో మత్స్య సంపదను ఎదేచ్ఛగా దోచుకొంటున్నారు.పోనీ లీజు చెల్లించి డ్యాంలోరొయ్యలు,తదితర మత్స్యసంపదను వేటచేసిపట్టుకుంటు న్నారంటే,అదేమీ లేదు.ఫిషరీస్ సొసైటీ వారి హక్కుగా చెప్పాలి.అదేమీ లేకుండా డ్యాం కు లీజు చెల్లించటం లేదు.లీజు చెల్లించ లేదు కదా డ్యాంలో వే టలు చెయ్యకుండా ఫిషరీస్ అధికారులువేటలు ను నిరోధిస్తారా అదేమీ లేదు.నిరోధించకపోవటం వల్ల నే మత్స్య సంపదను ఈ విధంగా దోపిడీ జరుగుతుందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఫిషరీస్ అధికారుల నిర్లక్ష్య మో, చేతకాని తనమో, అధికార పార్టీ ఒత్తిల్లు తదితర కారణాల వల్ల ఫిషరీ స్సొసైటీ సంఘం సకాలంలోప్రభుత్వానికి చెల్లించవలసిన రెండు ఫ సలీలకు సంబందించిన సుమారుగా రూ. 26.50 లక్షల రూపాయల లీజు నిధులు చెల్లించక పోయినప్పటకీపట్టించుకోక పోవటంలోగల అంతర్యమెంటన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి.ఫిషరీస్ అధికారులు నిర్లక్ష్యమోఅనాలోచితమో,చేతకానితనం అనుకోవాలో అంతుబట్టడం లేదు.దీనివల్ల ప్రభుత్వానికి చేరవలసిన నిధులు ఇప్పటికైననూ చెల్లిస్తారో,ఫిషరీస్ సొసైటీ ఎన్నికలు వచ్చే వరకూ కాలయాపన చేస్తూ అపుడు ఎవరు సొసైటీ చేజిక్కించుకొన్నవారు చెల్లిస్తారనిభావిస్తున్నారో అన్నది సంబంధిత అధికారులు తేల్చ వలసి ఉంటుంది.ఈ విధంగా రానున్న జూన్ నెల లోపు మరో 1433 వ ఫసలీ సొమ్ము మరో రూ. 16 లక్షల వరకూ ప్రభుత్వానికి లీజు చెల్లించవలసిఉంటుంది.గత రెండేల్లుగా లీజు నిధులు కొట్టిశ శీతారామ సొసైటీ సుమారు గా 32లక్షలు వరకూ చెల్లించ వలసి ఉంది.అంతేకాకుండా 1433 వ ఫసలీ నిధులు రానున్న జూన్ లోపలమరో రూ.16 లక్షలువరకూ చెల్లించవలసిఉంది.ఈ విధంగా అయితే మడ్డువలస డ్యాం కు మూడు ఫసలీల లీజు సొమ్ము సుమారుగా రూ.42.50 లక్షలు వరకూ మత్స్య కార సొసైటీ వారు చెల్లించ వలసివస్తుంది.ఇంత పెద్ద మొత్తంలో అమౌంట్ ను చెల్లిస్తారా నన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. చెల్లించినా! చెల్లించక పోయినా మత్స్య సంపదను డ్యాం లోనుండి వేటలు చేయకుండా సంబంధిత అధికారులు పూర్తిగానిలుపుచేస్తే,ఇందులో కొంతైనా సొమ్ముచెల్లిస్తారేమో కానీ,వేటలను యధావిధిగాకొనసాగిస్తున్నప్పటకీజిజిల్లా యంత్రాంగం కానీ,మత్స్య శాఖ వారు ఎవ్వరూ పట్టించుకోక పోవటం వల్లను ప్రభుత్వానికిచేరవలసిను నిధులుచేరే సూచనలు కనిపించటం లేదన్న అనుమానాలు కలుగుతున్నాయి.

# నా గెలుపును ఎవరూ ఆపలేరు.



శ్రీకాకుళం ఏప్రిల్ 10 (మేజర్ న్యూస్ ):తన విజయాన్ని అడ్డుకునేందుకు వైకాపా కుట్రలు పన్నుతోందని, అసత్య. విష ప్రచారంతో గ్రామాల్లో గొడవలు సృష్టించేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. తన గెలుపును ఎవరూ అడ్డుకోలేరని, విజయం తథ్యమని తేల్చిచెప్పారు. బాబు సూపర్ సిక్స్ ప్రచారంలో భాగంగా బుధవారం రూరల్ మండలం చాపురం పంచాయితీలో అల్లు నరసయ్య ఆధ్వర్యంలో తండ్రి, మాజీ ఎంపీపీ గొండు జగన్నాధరావుతో కలసి కూటమి అభ్యర్థి గొండు శంకర్ పాల్గొన్నారు. అనంతరం నగర పరిధిలోని సీపన్నాయిడు పేట, బైరివానిపేట. మచ్చువాని పేట ప్రాంతాల్లో గురుగుబిల్లి కమలనాథ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జనసేన, బీజేపీ నాయకులతో కలసి పాల్గొని ఇంటింట ప్రచారం చేశారు. తొలుత గ్రామానికి చెందిన పలువురు వైకాపాను వీడి టీడీపీలో చేరగా వారికీ కండువా వేయి పార్టీలోకి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గొండు శంకర్ మాట్లాడుతూ. ఇప్పటికే వైసీపీ ఖాళీ అవుతోందని, మరో మూడు నెలల్లో ఆపార్టీని ప్రజలు అథః పాతళానికి తొక్కేస్తారని జోస్యం చెప్పారు. ముఖ్యమంత్రి జగన్ రాష్ట్ర భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేసారని విమర్శించారు. నియోజకవర్గ ఎమ్మెల్యే మంత్రిగా వున్నా ఒక్క అభివృద్ధి పని చేపట్టలేకపోయారని, నగరంలోనే పలు ప్రాంతాలు మౌలిక వసతులకు దూరంగా ఉన్నాయాన్నారు. ఈ పరిస్థితుల్లో మార్పు రావాలంటే ఎన్ డి ఏ కూటమి విజయం చారిత్రక అవసరం అని పేర్కొన్నారు. ఎన్డియే నేతృత్వంలో చంద్రబాబు సారథ్యంలో రాష్ట్రం అగ్రగామిగా నిలుస్తుందని చెప్పారు. నియోజకవర్గంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, తాగు, సాగునీటి సరఫరాకు ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా కార్పొరేషన్ ఎన్నికలను అధికారం చేపట్టిన ఏడాదిలోగా నిర్వహిస్తామని చెప్పారు. వైసీపీ నేతల ప్రలోభాలకు గురికాకుండా ఎంపీగా రామ్మోహననాయుడు, ఎమ్మెల్యే గా తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు కూన సత్యం, సీపాన రాములు. సీపాన అప్పలనాయుడు, గురుగుబిల్లి వాసుదేవరావు, గురుగుబిల్లి వంశీకృష్ణ. అన్నెపు రమణ. పూజారి రామ్మూర్తి, సీపాన రమణ, కూన వైకుంఠరావు, సీపాన లక్ష్మణరావు. పేడాడ హేమసుందర్, బైరి మాజీ ఎంపీటీసీ ఎందు అమ్మన్నరావు, బీజేపీ నాయకులు పైడి వేణుగోపాల్, చల్లా వెంకటేశ్వరరావు, పైడి రాజారావు, పొన్నాడ సంజీవరావు, చౌదరి ధనలక్ష్మి, టీడీపీ నాయకులు కోరాడ హరగోపాల్, బోళ్ల నాగేంద్రయాదవ్. పీవీ రమణ, దొండపాటి నవీన్, రెడ్డి గిరిజాశంకర్, రాయి కిరణ్, అంబటి లక్ష్మిరాజ్యం, అంధవరపు శ్రీనివాసరావు, పేట పద్మావతి, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్య
శ్రీకాకుళం

## పద్నాలుగు మంది వాలంటీర్లు రాజీనామా



కొత్తూరు ఏప్రిల్ 10(మేజర్ న్యూస్) పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలం మాతల పంచాయితీ లో పద్నాలుగు మంది వాలంటీర్లు మూకుమ్మడి రాజీనామా చేశారు.రాజీనామా పత్రాలుపంచాయితీ కార్యదర్శి మాణికుమార్ కు అంద జేశారు. ఈ రాజీనామా పత్రాలు యంపిడిఓ కుళ్ణపంపిస్తామన్నారు. వాటిని యంపిడిఓ ఆమోదించాలని ఆయన పేర్కొన్నారు.

### పాశిగంగుపేట గ్రామంలో
### ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే రెడ్డి శాంతి



పాతపట్నం ఏప్రిల్ 10 మేజర్ న్యూస్: :పాతపట్నం మండలం పాశిగంగుపేట గ్రామంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి బుధవారం ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు గురించి వివరించారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగాలనంటే జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రి చేయాలనీ పిలుపునిచ్చారు.రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేరాడ తిలక్ ను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ లింగాల ఉషారాణి, సర్పంచ్ గేదేల వెంకట లక్ష్మి,వైస్ సర్పంచ్ రావడ వెంకట రావు ఏనుగుతల సూర్యం, వైస్ ఎంపీపీ గంగు శోభరాణి,ఎంపీటీసీ పడాల శాంతరావు,గురాడి అప్పన్న, తూలుగు ప్రవీణ్, మద్దు తాతయ్య మాస్టర్, మంచు చంద్రయ్య, గేదెలు సూర్యం, పనుకు మోహన్ రావు,కొండాల ఏరకయ్య, శీర్ల జోగారావు, జానకమ్మ,గోళ్ళ సంజీవ రావు,మద్ది నారాయణ రావు, మద్దు పార్వతీశం, మొర్రి రామ క్రిష్ణ, కర్రీ లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ధనబలం - ప్రజాబలానికి మధ్య పోటీ



కొత్తూరు ఏప్రిల్ 10(మేజర్ న్యూస్
స్వపక్షంలోనే ధనబలానికి -ప్రజాబల
దేశంనేతమాజీఎమ్మెల్యే కలమట వెంక
వెల్లడించారు. పార్లమెంట్ సభ్యులుకింజరా
అధినేత చంద్రబాబునుకలసి నియోజకవ
కలమట తెలియ జేశారు. తాము ప్రతిపక్షం
పోరాడిల్సిన దుర్భర పరిస్థితి ఏర్పడింద
బలమున్న మనంధనబలం తో పోరాడుతున్నామని,అందుకు మి అంద రు తనకు అండగా నిలవాలని ఆయన నియోజకవర్గం ప్రజలని కోరినట్లు వెల్లడించారు. నియోజక వర్గం పరిస్థితి వివరించాగా రెండు రోజులుసమయం కావాలని అడిగారని తెలియ జేశారు. పాతపట్నం నియోజక కేంద్రంలో 12 వ తేదీన నియోజక వర్గ ప్రజలకు జరిగిన అన్యాయానికి నిరసనగా భారీ ఎత్తున ర్యాలీ తీయనున్నట్లు కలమట తెలిపారు. ఆరోజున ప్రతీకార్యకర్త, నాయకులు సంఘీభావం తెలియ జేయాలని మీడియా సమావేశం లో కోరారు. ఆ సమావేశానికినియోజకవర్గం లో ఐదు సార్లు ఎమ్మెల్యే గా ఎన్నికైప్రజలకు సేవలు అందించి అభివృద్ధి చేసిన నా తండ్రి మోహనరావు పాతపట్నం సమావేశంలో పాల్గొంటున్నారని మాజీ ఎమ్మెల్యే తెలియ జేశారు.12 వ తేదీ సమావేశనికి నియోజక వర్గ ప్రజలు పెద్దఎత్తున హాజరై సభ విజయవంతం చేయాలని కోరారు.

# కల్లేపల్లిలో వైసీపీకి ఝలక్

**టీడీపీలోకి భారీ చేరికలు.**



శ్రీకాకుళం ఏప్రిల్ 10 (మేజర్ న్యూస్ ):శ్రీకాకుళం రూరల్ మండలం కల్లేపల్లిలో వైసీపీకి షాక్ తగిలింది. గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ కుమారుడు, వైకాపా నేత జయానంద్, సర్పంచ్, వార్డ్ సభ్యులతో సహా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మూకళ్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొండు శంకర్ సమక్షంలో 300 కుటుంబాలతో వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. విశాఖ ఏ కాలనీలోని అభ్యర్థి కార్యాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో టీడీపీలో చేరిన జయానంద్, అనుచరులకు గొండు శంకర్ కండువాలను వేసి పార్టీలోకి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రానున్న ఎన్నికలతో వైసీపీ గంగలో కలుస్తుందని అన్నారు. అయిదేళ్లలో వైకాపా నాయకులు ప్రజాధరణ పొందలేక పోయారని విమర్శించారు. జగన్ ప్రజా వ్యతిరేక విధానాలు, నిర్ణయాలకు తీవ్ర వ్యతిరేకత వస్తోందని, అందువల్లనే నాయకులు, కార్యకర్తలు వైసిపిని వీడి టీడీపీలో చేరుతున్నారని చెప్పారు. కూటమి లక్ష్యాలు. టీడీపీ ప్రజాకార్షక పథకాలను మెచ్చి టీడీపీకి మద్దతు తెలుపుతున్నారని అన్నారు. రానున్న ఎన్నికల్లో విజయం ఖాయమని ధీమాను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### ఇంటింట ప్రచారంలో తెదేపా శ్రేణులు.

పలాస ఏప్రిల్ 10 (మేజర్ న్యూస్ ):పలాస మండలం చినంచల పంచాయతీ చినంచల, గంగువాడ , కేదాపురం, ఈదురాపల్లి గ్రామం నందు శంఖారావం బాబుబిసూపర్‌బిసిక్స్ కార్యక్రమంలో భాగంగా... రేపు రానున్న ఎన్నికల్లో పలాస నియోజకవర్గ పార్లమెంట్, అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని....ప్రతి ఇంటికి వెళ్ళి వివరిస్తూ... ప్రజలను చైతన్యం కలిగిస్తూన..ఈ కార్యక్రమంలోపిరికట్ల విఠల్ రావు , దువ్వాడ సంతోష్ రామ్ నాయుడు, తమ్మినేని గంగారం, పినకన తిరుమలరావు,పనకన రమేష్, ఫైల్ చక్రధర్, ఫైల్ విష్ణుమూర్తి అరియాపల్లి ప్రభుదాస్, కాంచరాన అనిల్, మజ్జి భాస్కర్ రావు, అట్టాడ వాసు,ఫైల పాపారావు, ఒట్టుకలు పాల్గొన,పడ్డ కాళిదాసు, ఫైల్ నాగార్జున, భానుమూర్తి, తాతయ్య, కాసి మార్కండేయులు, నరసింహులు, నీలాచలం, వెంకట్రావు, గుంట ధర్మారావు, చాపల తిరుపతిరావు, జగన్, పీరికట్ల ధనంజయ ,వడ్డీ యాదగిరి, వంకల కుర్మారావు, చంద్రశేఖర్ అధికారి, జనార్ధన, తారక,టీడిపి జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొనటమైనది.